వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 20, జనవరి 2024 16 పేజీలు

# ఓటరు జాబితా నవీకరణను పూర్తి చేయాలి




16లో..

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

రాన్ను ఎన్నికలకు ఓటర్ల జాబితా నవీకరణను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శుక్ర వారం సాయంత్రం హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల అధి కారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల

# ఆన్‌లైన్‌లనే... ప్రదర్శనలు



- 'ఇన్‌స్పైర్ మనక్' నమూన ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి
- జిల్లా నుంచి 122 ఎగ్జిబిట్స్‌ల ఎంపిక
- గురువారంతో ముగిసిన గడువు
- చాలామంది అప్‌లోడ్ చేయకపోవడంతో 27వ తేదీ వరకు పెంచిన అధికారులు

వివరాలు 2లో..

**27వ తేదీ వరకు అప్‌లోడ్ చేయొచ్చు : డాక్టర్ కె.శ్రీనివాస్, వరంగల్ జిల్లా సైన్స్‌ఆఫీసర్**

ఇన్‌స్పైర్ మనక్‌లో ఎంపికైన విద్యార్థుల ఎగ్జిబిట్స్‌లను ఈనెల 18వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించాం. కానీ, ఈ గడువు 27వ తేదీ వరకు పెంచాం. ఇప్పటి వరకు దాదాపు 100 ఎగ్జిబిట్స్ మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఎంఈవోలు, హెచ్‌ఎంలు సమన్వయం చేసుకుని మిగితా 22 ఎగ్జిబిట్స్ 27వ తేదీలోపు పూర్తి చేయాల్సి ఉంటుంది.

*ప్రభాతవార్త, వరంగల్ :*

పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల ఆలోచనలకు పదనుపెట్టి భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఏటా 'ఇన్‌స్పైర్ మనక్' పోటీలు నిర్వ హిస్తుంది. 2022-23 ఏడాదికి సంబంధించి ఆన్‌లైన్‌లో దర ఖాస్తులు స్వీకరించారు. జాతీయస్థాయిలో ఉత్తమ ఆలోచనలను ఎంపిక చేసి విద్యార్థుల ఖాతాల్లో రూ.10వేల చొప్పున జమ చేశారు. ఇక జిల్లా స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేయాల్సి ఉంది. గత నవంబర్‌లో పోటీలు జరగాల్సి ఉండగా ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడ్డాయి. సమయభావంతో ఈసారి ఇన్‌లైన్‌లో ప్రదర్శనలు ఇవ్వాలని ఆదేశాలు

# మామూళ్ల... బెల్టు

- ఎక్సైజ్ చుట్టుముడుతున్న ఆరోపణలు
- ప్రతి నెల ఠంచన్‌గా అక్రమ వసూళ్లు
- యథేచ్ఛగా లూజ్ సేల్స్, స్పిరిట్ కలిపి అమ్మకాలు
- కన్నెత్తి చూడని అధికారులు




2లో..

*పరకాల- ప్రభాతవార్త:*

అక్రమ మధ్యాన్ని అరికట్టాల్సిన ఎక్సైజ్‌శాఖాధికారులే ఆ దందాను ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు వ్యక్త మవతున్నాయి. వైన్స్‌లు, బార్‌ల నుంచే కాదు. ప్రతి నెల బెల్టుషాపుల నుంచి కూడా ఠంచన్‌గా మామూళ్లు వసూలు చేస్తు న్నారన్న ఆరోపణలు ఎక్సైజ్ శాఖ అధికారులను చుట్టు ముడు తున్నాయి. దీనికి కారణం లేకపోలేదు. పల్లెల్లో ఎక్కడ చూసినా బెల్లుసాపుల కిక్కుపుల్‌గా కనిపి స్తోంది. ఏ గ్రామంలో చూసినా బెల్లుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అ నుమ తులు లేకుండా విచ్చలవిడిగా వ్యవహ రిస్తున్నారు. తనిఖీలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు ముడుపులు తీసుకొని మౌనంగా ఉంటున్నారని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాడవాల పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు ఉన్నాయి. కొన్నిచోట్ల రెండు మూడు కూడా సమీప ప్రాంతాల్లోనే ఉండటం గమనార్హం. ఎక్కడైతే విక్రయాలు ఎక్కువగా ఉంటాయో అక్కడ బెల్టుషాపు నిర్వాహించాలంటే ఆ వాడ ఏ వైన్స్ పరిధిలోకి వస్తుందో ఆ యజమానితో ఒక ఒప్పందం కుదుర్చుకొని మధ్యం విక్రయాలు కొనసాగిస్తారు. పరకాల పట్టణంలో 9 వైన్సులు ఉంటే వీటికి అనుబంధంగా సుమారు వందకు పైగా బెల్టుషాపులు ఉన్నాయంటే పరిస్థితి

# మాదక ద్రవ్యాలకు... దూరంగా ఉండాలి



**డ్రగ్స్‌తో దుష్పరిమాణాలు అనేకం**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

16 పేజీలో...

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్సతో దుష్పరి మాణాలు ఉంటాయని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపా లపల్లి జిల్లాకేంద్రం లోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ అంశంపై మెడికల్ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించగా ఎస్పీ కిరణ్ ఖరే ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమని ఎస్పీ సూచించారు. మాదక ద్రవ్యాలు దేశభక్తిని, యువతను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. డ్రగ్స్ సమాజ మను గడకు, యువత జీవితానికి వినాశనకారి అన్నారు. దీన్ని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక

# పెండింగ్ ధరఖాస్తుల పరిశీలన.... పూర్తి చేస్తాం



16లో...

**వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్, ప్రభాతవార్త*

ఓటరు జాబితాలో పెండింగ్ ధరఖాస్తుల పరిశీలన చేపట్టామని త్వరితగతిన పూర్తిచేస్తామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నివేదించారు. శుక్రవారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్‌లో హైద్రాబాద్ నుండి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్‌రాజ్ ఎలక్షన్ కమిషనర్లు లోకేష్‌కుమార్, సర్పరాజులతో కలసి జిల్లా కలెక్టర్‌లతో ఓటర్ల జాబితాపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితాలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 4336ధరఖాస్తులను తక్షణం పరిశీలన చేపట్టి పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం వంటి పోటీలు

# ఆన్‌లైన్‌లోనే ప్రదర్శనలు

**మొదటి పేజి తరువాయి :**

ఆదేశాలు అందాయి. నిజానికి ఈనెల 18లోగా విద్యార్థులు ఆన్‌లైన్‌లో నమూనాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. చాలా మంది అప్‌లోడ్ చేయకపోవడంతో ఈనెల 27వ తేదీ వరకు గడువు పెంచారు. అయితే గతంలో కొవిడ్ సమయంలో ఆన్‌లైన్ నిర్వహించిన్ర పదర్శన నిబంధనలకు ఈ సారి కూడా అమలు చేస్తారు.

**రూ. 10వేలు ఖాతాల్లో జమ**

వైజ్ఞానికి ప్రదర్శనలో పాల్గొనేందుకు ఏటా చాలా మంది విద్యార్థులు పోటీ పడుతున్నారు. టీచర్ల సహకారంతో నూతన ఎగ్జిబిట్స్ రూపొంది స్తున్నారు. అయితే ప్రాజెక్ట్ వీడియో, ఆడియో, ఫొటోలను ఆన్‌లైన అప్‌లోడ్ చేయాలి. వీడియో 2 నిమిషాలు, 30 ఎంబీ దాటకుండా ఉండాలని సూచించారు. ప్రాజెక్ట్ నమూన అవసరమైన సామగ్రి ఇతర అవసరాల కోసం రూ. 10వేలు విద్యార్థి ఖాతలో బ్యాంక్‌లో జమ చేస్తారు. ఈ డబ్బుతో ఎగ్జిబిట్స్‌ను తయారు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు.

**ముగ్గురు న్యాయ నిర్ణేతలు**

ఆన్‌లైన్ పోటీల్లో ఉత్తమ ఎగ్జిబిట్‌లను ఎంపికకు ముగ్గురు సభ్యుల బృందం పర్య వేక్షిస్తుంది. జాతీయ ఆవిష్కరణ సంస్థ(నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్) నుంచి ఒకరు, జిల్లాకు చెందిన ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు నాయ్య నిర్ణేతలుగా వ్యవహరిస్తారు. ప్రతి నమూనకు పది చొప్పున మార్కులుండగా ప్రతిభ ఆధారంగా కేటాయించ నున్నారు. ప్రతి జిల్లాలో ఎంపికైన ఎగ్జి బిట్స్‌లలో పది శాతం మంది విద్యార్థులను రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈనెల 27వ తేదీ తర్వాత తేదీలను ఖరారు చేసి ఆన్‌లైన్‌లో ప్రదర్శనలను వీక్షించు న్నారు.

# మాముళ్ల బెల్టు

**మొదటి పేజి తరువాయి :**

అర్థమవుతోంది. ఇవి ఆయా వాడల్లో ఒక మినీ వైన్స్‌లా దర్శినమిస్తున్నాయి. సాయంత్రం నుంచి ఆ ప్రాంతంలో రద్దీ కనిపిస్తోంది. ఎక్సైజ్ పాలసీలో లక్షల రూపాయలు వెచ్చించి వైన్స్ షాపుల లక్కీడ్రా ద్వారా దక్కించు కున్న యజమానులు తమ లాభాల కోసం వక్ర మార్గాల్లో మధ్యం విక్రయాల ద్వారా జేబులు నింపు కునేందుకు ప్రయత్నాలు చేస్తారు. ఇక్కడే ఆయా బెల్లుషాపుల్లో లూజ్ సేల్స్ విచ్చలవిడిగా సాగు తున్నాయి. సగం అసలు లిక్కర్‌లో మరోసగం స్పిరిట్ కలిపి విక్రయాలు చేసి మందుబాబుల ప్రాణా లతో చెలగాటం ఆడుతున్నారు. ఇది ఊరూరా వాడవాడలా యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు పట్టించు కోకపోవడం వెనుక మామూళ్ల బాగోతమేనన్న ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ప్రతి నెల ఒక్కొక్క బెల్లుషాపు నుంచి రూ. 5వేల వరకు వసూలు చేస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ లెక్కన ప్రతి నెల ఎక్సైజ్ అధికారులకు లక్షల రూపాయలు ఈ మామూళ్ల టాంచన్‌గా మూడుతున్నాయన్న ఆరో పణలు వినిపిస్తు న్నాయి. వైన్స్‌షాప్ నిర్వహించే ఓ యజమాని ఎక్సైజ్ అధికారులకు, మధ్యం వ్యాపా రులకు మధ్యబ్రోకర్‌గా వ్యవహరిస్తూ ప్రతినెలా ఈ మామూళ్ల వసూలు చేసి అందిం చడమే పనిగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ మామూల్లు కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ముట్టచెప్పడంతో అక్రమ మధ్యం వ్యాపారం సాఫీగా సాగుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ....**

బెల్లుషాపులను నివారించాల్సిన ఎక్సైజ్, పోలీస్ అధికారులు శాసన సభ ఎన్నికలు పూర్తిగానే బెల్టుదుకాణాలపై కన్నెత్తి చూడక పోవ డంతో ఇక తమ ఇష్టానుసారంగా కొన సాగు తుందని బెల్టు దుకాణాల యజమానులు సంబ రాలు మునిగి పోతున్నారు. ప్రభుత్వము ఆధీనంలో నడుస్తున్న లైసెన్స్ కలిగిన వైన్స్ షాపుల్లో లభించని వివిధ రకాల బ్రాండ్ల మధ్య బెల్టు దుకాణాలలో దర్శనమిస్తుందని పలువురు వాపోయారు.

**నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి....**

గ్రామాల్లో బెల్లుషాపులు నిర్వహించడం వలన మధ్యానికి బానిసైన కుటుంబాలు అప్పులపాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికి దార పోస్తున్నారు. ముఖ్యంగా యువత మధ్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరగ డానికి మధ్యం కారణమవుతోంది. బెల్టు షాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని పలువురు విన్న పం చేస్తున్నారు.

# శ్రీరాముని ఆయోధ్య పేరుతో ఓట్లు పొందడానికి బిజెపి ప్రయత్నం

**...సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

*మర్రిగూడ,19జనవరి,ప్రభాతవార్త:*




ప్రజల మౌలిక సమస్యలు నిరుద్యోగం ,పేదరికం పరిష్కరించకుండా కేంద్రం ప్రభుత్వం బిజెపి మతం,శ్రీరాముని అయోధ్య పేరుతో ఓట్లు పొందా లని పథకం ప్రకారం ప్రయత్నిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం రోజున సిపిఐ మండల కమిటి సమావేశం మర్రిగూడ మండలంలో జరిగింది. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ఈ పది సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ దేశాన్ని కార్పొరేట్ వర్గాలకు అప్ప జెప్పే విదంగా దేశ సంపదను దోచిపెడుతూ అప్రజాస్వామిక ,నియంతంత్వ పరిపాలన సాగిస్తున్న బిజెపికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని అన్నారు. మతం దేవుడు వారి వ్యక్తిగత నమ్మకాలని,దీనిని సొమ్ము చేసు కోవాలని బిజెపి ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. లౌకిక సామ్యవాదాన్ని , రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందని ,ఆ నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకో వాలన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు, ఎస్ఎల్‌బిసి చర్లగూడెం రిజర్వాయర్‌లను పూర్తి చేస్తే జిల్లా పూర్తిగా సస్యశ్యామలం అవు తుంద న్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూ నిస్టు పార్టీ కృషి చేయాలని, వారి త్యాగాలను ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. ఈ సమా వేశానికి బుర్ర శేఖర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో మండల పార్టీ కార్యదర్శి ఆదుల భిక్షంరెడ్డి,సహాయ కార్యదర్శి బూడిద సురేష్, మండల పార్టీ నాయకులు ఎరుకల ఎరుకల నిరంజన్ ,రఘుమయ్య,కోమటి రెడ్డి గిరి, ,కొమరయ్య,నరసింహ, లపంగి రవి కుమార్,బాల కిషన్,కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముని ఆయోధ్య పేరుతో ఓట్లు పొందడానికి బిజెపి ప్రయత్నం

*నూతనకల్,19జనవరి,ప్రభాతవార్త:*

2024లో జరగబోయే భువనగిరి పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరుపున బిసి సామాజిక వర్గానికి చెందినవారికి కేటాయించాలని బిసి సంఘం జిల్లా నాయకులు జటంగి సతీష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు బిసి నేతైన దూదిమెట్ల బాలరాజు యాదవ్‌కు భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు సీటును కేటాయించాలని బిసి వర్గాల తరుపున బిఆర్ఎస్ పార్టీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల వీరు యాదవ్, ఎల్లముల పరమేష్, భూతం ప్రశాంత్, బెజ్జంగి సతీష్, చౌగాని శీనుగౌడ్, నవీన్, మహేందర్, పాల్గొన్నారు.

# కోఆప్షన్ నెంబర్ పదవికి రాజీనామా

*నూతనకల్,19జనవరి,ప్రభాతవార్త:*

మండల కోఆప్షన్ నెంబర్ పదవికి రాజీనామా చేసినట్లు మండలపరిషత్ కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ అలీ అబ్బాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండల పరిషత్‌లో ప్రోటోకాల్, మండల పరిషత్ నిధుల కేటాయింపు విషయంలో శిలాఫలకాల్లో పేర్లు పెట్టకపోవడం,మండల సర్వసభ్య సమావేశానికి పిలవకపోవడం,తనకు తగిన ప్రాధాన్యత లభించకపోవడంతో ఈ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.పలుమార్లు ఈ విషయం ఎంపిడివో దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని,మండలపరిషత్ అధ్యక్షురాలు చెప్పి నట్టు ఎంపిడివో వింటుందన్నారు.తన రాజీనామా పత్రాన్ని తానే స్వయంగా మండల అభివృద్ధి అధికారికి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# రెండు రోజులు ప్రత్యేక ప్రచార పని దినాలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా**

*భూపాలపల్లి రూరల్, జనవరి 19 ప్రభాతవార్త:*



భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండు రోజులు ప్రత్యేక ప్రచార పని దినాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా అన్నారు. శుక్రవారం ఆర్డీవో రమాదేవితో కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ నెల 20, 21 వ తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బీఎల్‌ఓలకు ఓటరు నమోదు, దిద్దుబాటు చర్యలు, తొలగింపురిజాస్టార్ వంటి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయంలో ఏదైన తప్పిదం జరిగితే తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా గంట రవికుమార్ నియామకం

*పోచమ్మ మైదాన్, జనవరి 19, ప్రభాతవార్త*



తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి 35జిల్లాలకు అధ్యక్షులను, రాష్ట్ర కమిటీ వివిధ మోర్చాలకు అధ్యక్షులను ఇటీవల ప్రకటించారు. అందులో భాంగా వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా గంట రవికుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా నేతలకు, ముఖ్య నాయకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ ఎంపి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వాన్ని బలపర్చడానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా నాయకత్వం కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి నాయకత్వంలో మరింత ఉత్సాహంతో పని చేస్తానని పేర్కొన్నారు.

# వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్**

*పోచమ్మ మైదాన్, జనవరి 19, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొ రేషన్ లోని కౌన్సిల్ హాల్‌లో వార్త జాతీయ తెలుగు దిన పత్రిక 2024 నూతన క్యాలెండర్‌ను గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాలు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త జాతీయ తెలుగు దిన పత్రిక యాజమాన్యానికి, అలాగే



ఆర్ఎం జె.వెంకటర్నం, ఛీఫ్ బ్యూరో వెంకట నర్సయ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యుఎంసి అడిషనల్ డైరెక్టర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్ ఉన్నతాధికారులు, అధికారులు, డిపిఆర్ఓ ఆయూబ్, వార్త జర్నలిస్టు ఈద శ్రీనాధ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సును ఢీకొట్టిన ఆయిల్ ట్యాంకర్

-డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు గాయాలు

ప్రభాతవార్త- బాలసముద్రం:
హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల సమీపంలో మధ్యాహ్నం ఒటిగంట సమయంలో వక్ర నుండి హన్మకొండకు వస్తున్న వరంగల్ టూ డిపోకి చెందిన టీఎస్032జడ్0308 బస్సుకు ఓవర్ స్పీడ్‌లో వస్తున్న ఆయిల్ ట్యాంకర్ గుద్దడంతో బస్సు యొక్క ముందు భాగం దెబ్బతిన్నది బస్సులో ప్రయాణిస్తున్న డ్రైవర్‌తో పాటు ఏడుగురి



ప్రయాణికులకు దెబ్బలు తగిలాయి. విషయం తెలిసిన వెంటనే వరంగల్ టూ డిపో మేనేజర్ జీ.సురేష్, స్పాట్‌లోకి వెళ్లి ఆత్మకూరు పోలీస్టేషన్‌లో ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి క్షతగాత్రులను ఎంజిఎంకు తరలించడం జరిగింది. ఆత్మకూరు పోలీస్ సిఐ, డిపో మేనేజర్, ఆర్టీసి ఉద్యోగులు క్షతగాత్రులకు ఎంజిఎం హాస్పటల్లో మెరుగైన చికిత్స అందించారు. ఆయిల్ ట్యాంకర్ హెవీ స్పీడ్‌లో రావడం వల్ల అదుపుతప్పి బస్సును గుద్ది పల్టీ కొట్టి బోల్తాపడి కిందపడిపోయింది.

## ఎస్సీ గురుకులం పాఠశాలలను ఏటూర్‌నాగారంలోనే నిర్వహించాలి

**నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు**

**జాడి రాంబాబు**

**ఏటూర్‌నాగారం, జనవరి 19, ప్రభాతవార్త:**
సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను ఏటూర్‌నాగారంలోనే నిర్వహించాలని ఎస్సీ నేతకాని హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు అన్నారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో నేతకాని హక్కుల పరిరక్షణ సమితి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల క్రితం ఏటూర్‌నాగారం స్థానిక మండల కేంద్రానికి మంజూరై ఎస్సీ గురుకుల పాఠశాలను నేటి వరకు కూడా ఏటూర్‌నాగారం కేంద్రంగా తరగతులు నిర్వహించకపోవడం బాధాకరమన్నారు.కొంత కాలం మంగపేటలో నిర్వహించి మరల మల్లంపల్లికి తరలించడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితమే ఏటూర్‌నాగారంలో ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగిందని ఏళ్ల గడుస్తున్నా నిర్మాణం చేపట్టక పోవడం దళితుల విద్యా వ్యవస్థపై వివక్ష చూపడమే ఇందుకు నిదర్శమన్నారు. ప్రస్తుతం మల్లంపల్లిలో కొనసాగుతున్న ఎస్సీ గురుకుల పాఠశాల హాస్టల్‌లో కిటికీలకు తలుపులకు లేకపోవడం, మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేక అధ్వాన్న స్థితిలో పిల్లలు ఉన్నారని అ న్నారు. సంబంధిత అధికారులు విద్యార్థుల అవస్థలు గుర్తించి తక్షణమే సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను ఏటూర్‌నాగారంలో చేపట్టాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగొండ శంరావు, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు దుర్గం లక్ష్మీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు పూనస నర్సింహారావు, భీం సైనిక దళ్ జిల్లా ప్రధాన కార్యాదర్శి జాడి వెంకట్, నేతకాని జిల్లానాయకులు కొండగొర్ల రాజేష్, చిలుమల రాంబాబు, కుమ్మరి రాంబాబు, కొండగొర్ల శ్రీనివాస్, గాందెర్ల నర్సింహారావు, నాగరాజు, సునారికాని బైరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిమయాలు పాటించాలి



**ఏటూర్‌నాగారం, జనవరి 19, ప్రభాతవార్త:**
రోడ్డు భద్రత నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని ములుగు జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్‌లు అన్నారు. శుక్రవారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. 2024 ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఈ రోడ్డుభద్రత మహోత్సవాలు జరుగుతాయని అన్నారు. ప్రమాదాలు అరి కట్టడం కోసం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని వారు సూచించారు. వాహనదారులు పత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది అజయ్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20,21వతేదీల్లో ఓటరు నమోదు కార్యక్రమం

**తహసీల్దార్**

**ఏటూర్‌నాగారం, జనవరి 19, ప్రభాతవార్త:**
ఈనెల 20, 21వ తేదీలలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ ఖాజామొహిద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 1వతేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకొని వారి కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 28పోలింగ్ కేంద్రాల్లో 18 సంవత్సరాలు నిండిన వారు ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని, సవరణలకు ఫారం 8, తొలగింపుకు ఫారం 7 ద్వారా దరఖాస్తులను బీఎల్ఓలకు అందజేసి ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

## ఆర్ట్స్ కళాశాలతో రెసిడెన్షియల్ కళాశాల ఎంఓయు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 ప్రభాతవార్త :**
తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ములుగు ఐటీడీఏ ఏటూరునాగారం వారు యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పొలిటికల్ సైన్స్ విభాగం, తెలుగు విభాగాలతో పరిశోధన రంగాలలో ఎంఒయు మెమోరాండం ఆఫ్ అండ ర్స్టాండింగ్ ఒప్పందం కుదుర్చుకు న్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ఆధ్వర్యంలో టీటీడబ్ల్యుఆర్డీసీ ములుగు ఐటీడీఏ ఏటూరు నాగారం కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకు రాలైన డాక్టర్ కె.రాధిక, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు అయినటువంటి డాక్టర్ టి.సంజీవ్ పరస్పరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అదేవిధంగా తెలుగు విభాగం వారు కూడా ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె.లక్ష్మీనారాయణ, డాక్టర్ శేషు, తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ శివ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ డీన్‌గా ఆచార్య గాదె సమ్మయ్య

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 ప్రభాతవార్త :**
ఆచార్య గాదె సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీగా పదవీ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారంనుంచి రెండు సంవత్సరాల కాలం పదవిలో కొనసాగనున్నారు. డీన్‌గా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌ను పటిష్టపరచడంలో ముఖ్యపాత్రను పోషిస్తారు. ఆచార్య సమ్మయ్య బీఫార్మసీ, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని కేయూలోని ఫార్మసీ కళాశాలలో పూర్తిచేశారు. మాస్టర్ ఆఫ్



ఫార్మసీని బనారస్ హిందూ యూనివర్సిటీ వారణాసిలో పూర్తిచేశారు. ఈయన పర్యవేక్షణలో నాలుగు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేయడం జరిగింది. మూడు డాక్టరేట్ డిగ్రీ సమర్పించడానికి సిద్ధంగా ఉన్నారు. మరో నలుగురు ప్రస్తుతం వారి రీసెర్చ్ కొనసాగిస్తున్నారు. ఆచార్య సమ్మయ్య 73ఆర్టికల్స్ నేషనల్ ఇంటర్నేషనల్ జర్నల్లో ప్రచురించడం జరిగింది. ఆచార్య గాదె సమ్మయ్యకు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియచేశారు.

# నేరాలు-దారుణాలు

## యువకుడు ఆత్మహత్య



**మల్హర్‌రావు, జనవరి 19, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చొప్పరి శ్రీనివాస్(30) అనే యువకుడు శుక్రవారం మధ్యాహ్నం తన ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వృత్తిరీత్యా డ్రైవర్ అయిన శ్రీనివాస్ భూపాలపల్లిలోని ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేస్తున్నాడు. దతంలో ప్రేమ వివాహం చేసుకున్న శ్రీనివాస్‌కు ఆబంధం ఎక్కువ కాలం నిలవలేదు. భార్యతో విడాకులు తీసుకొని తల్లిదండ్రులైన లక్ష్మీ, రాజేష్‌తో జీవిస్తున్నాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు.

## చెన్నకేశవస్వామి జాతర హుండి లెక్కింపు



**చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త**
మండలంలోని లింగగిరి గ్రామంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి జాతర హుండి లెక్కింపు శుక్రవారం చేపట్టారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ జాతర మూడు రోజుల పాటు కొనసాగింది. కాగా గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, ఉపసర్పంచ్ బూరుగు రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో హుండి లెక్కింపు కొనసాగించారు. స్థానిక ఆలయ పూజారి కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కింపు చేపట్టగా మొత్తం భక్తుల నుండి రూ.2,00,621 కానుకలతో పాటు నగదు ఆదాయం వచ్చిందన్నారు. గత ఏడాది రూ.1,41,210 ఆదాయం కాగా ఈ ఏడాది అదనంగా రూ.59,411 వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పులిశోభన్, సొసైటి డైరెక్టర్ మల్లం సాగర్, చీకటి వెంకటేశ్వర్లు, మల్లం వేణు, సాదబోయిన రాజు, రాకం వేణు, రాకం శ్రీనివాస్, ఒరుగంటి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన సదస్సు



**చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై శుక్రవారం ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వికసిత భారత్ సంకల్పయాత్రలో భాగంగా మండలంలోని గొల్లబామతండా, గొల్లపల్లి గ్రామాల సర్పంచ్‌లు రమేష్, నాజీల అధ్యక్షతన సదస్సులు కొనసాగించారు. బ్యాంకింగ్, ఉజ్వల పథకం, తపాలా, వ్యవసాయ, వైద్య ఆరోగ్యశాఖ అంగన్‌వాడీ కేంద్రాల యొక్క సంక్షేమ పథకాలపై ముందుగా స్క్రీన్‌పై ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భారతి, ఎస్‌బిఐ మేనేజర్ మోహన్‌లాల్, ఏపిఎం ఈశ్వర్, యూనియన్ బ్యాంక్ కోఆర్డినేటర్ కళ్యాణ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధ, సీపీ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు వైద్య సిబ్బంది, వీవోఏలు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో జెండాల ఆవిష్కరణ**

**చిట్యాల, జనవరి 19, ప్రభాతవార్త**

చిట్యాల మండలకేంద్రంలోని రామాలయ స్థలంలో ఈనెల 22న నిర్వహించే మహ అన్నదాన కార్యక్రమానికి గ్రామప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బుర్ర సదయ్య గౌడ్ పిలుపునిచ్చారు. ఈమేరకు శ్రీరాముల వారికి సంబంధించిన జెండాలను హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం బుర్ర సదయ్య మాట్లాడారు. ఈనెల 22న జరగబోయే అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని చిట్యాల గ్రౌండ్‌లో ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడి



ఆలయాన్ని గత ఐదేళ్లుగా ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుడి ఆలయాన్ని గత ఐదేళ్లుగా ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. హిందువుల నూరేళ్ల కళ ఆలయం పూర్తితో నెరవేరిందని, ఆలయంలో కొలువు తీరే బాల రాముని ప్రతిష్టను కనులారా వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను వీక్షించి తరించాలని, అలాగే సాయంత్రం కాలంలో ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలను వెలిగించాలని గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుర్ర సదయ్య, నేపాలీ వేణు, చిలుముల శ్రీను, బుర్ర వెంకటేష్, కట్కూరి నరేందర్, చిలుముల రాజమౌళి, తాటిపల్లి శ్రీనివాస్, దేవా సతీష్, వల్లాల ప్రవీణ్ గౌడ్, మైదం శ్రీకాంత్, పిట్టల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**-కృతజ్ఞతలు తెలిపిన బిజెపి నాయకులు**

**కాటారం, జనవరి 19, ప్రభాతవార్త**

పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షునిగా మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి తనయుడు, మంథని ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియమితులైనట్లు కాటారం మండల బిజెపి శ్రేణులు శుక్రవారం ప్రకటనలో వెల్లడించారు. సునీల్ రెడ్డిని బిజెపి జిల్లా అధ్యక్షునిగా నియమించిన బిజెపి రాష్ట్ర



అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు బిజెపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, కాటారం మండల ప్రధాన కార్యదర్శులు పూసాల రాజేంద్రప్రసాద్, గంట అంకయ్య, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగె రంజిత్ కుమార్, బొంతల రవీందర్, జిల్లెల శ్రీశైలం, మంత్రి సునీల్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు నడిగోట శ్రీవాణి, మెరుగు సౌజన్యలు హార్దిక శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. రానున్న పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో సునీల్ రెడ్డి సారధ్యంలో విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు.

## కోటగుళ్లకు పూజా సామాగ్రి వితరణ



**గణపురం, జనవరి 19, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్లు శ్రీనివాస్-జయలక్ష్మీ, రవీందర్-స్వర్ణలత, జెస్సి బ్యూల-విజయనంద్, వ్యాంసాని రాజు రూపశ్రీ దంపతులు రూ.5వేలతో పూజా సామాగ్రిని శుక్రవారం అందజేశారు. మొదట వారు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పూజా సామాగ్రి అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ఎస్సీ ఎస్టీ కేసులో ముగ్గురు అరెస్ట్

**కాటారం, జనవరి 19, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని జాదరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రఘుపల్లికి చెందిన గోమాస పోషమల్లు అనే వ్యక్తిపై ఈనెల 12న అదే గ్రామానికి చెందిన ముగ్గురు రెడ్డిగాండ్ల కులానికి చెందిన వ్యక్తులు గొడవపడిన విషయంలో అతనిపై దాడిచేసి గొడ్డలితో తలపైన నిరికిన విషయంలో ఈనెల 13న కాటారం పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ కేసు నమోదైనట్లు కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కాగా ఈకేసులో సాక్షులను విచారించి దర్యాప్తు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. నిందితులైన వెన్నపురెడ్డి దామోదర్ రెడ్డి, వేమునూరి వెంకన్న, వేమునూరి అరుణ్ కుమార్ అనే ముగ్గురిని అరెస్ట్ చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

## మృతుని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి



**దుగ్గొండి, జనవరి 19, ప్రభాతవార్త**

మండలంలోని బందపల్లి గ్రామానికి చెందిన పొరెడ్డి వీరారెడ్డి ఇటీవల మృతిచెందారు. మృతుని కుటుంబాన్ని కుమారులు పొరెడ్డి రాజిరెడ్డి, పొరెడ్డి గోపాల్‌రెడ్డి, పొరెడ్డి సాంబరెడ్డిలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, జయరామ్‌నాయక్, కొల్లూరి రాజు, ఆవుల నర్సింహారెడ్డి కాగా మండలంలోని శివాజీనగర్ గ్రామానికి చెందిన బుస్సారి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని కుమారుడు బుస్సారి రాజేశ్వర్‌రావును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో నాయకులు పెండెం రామానంద్ తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్రల్ల బాబు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్‌లో గ్రామసభ

**చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త**

మండలంలోని అమీనాబాద్ సబ్ సెంటర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో మన ఆరోగ్య శాఖ సంబంధించిన విషయాలు వివరించారు. అమీనాబాద్ గ్రామంలో నిర్మించిన దాన్ని పూర్తి చేయాలి సబ్ సెంటర్ పూర్తిగా నిర్మించలేదు. సబ్ సెంటర్ల త్వరగా పూర్తి చేసి అందులో అవసరం అవసరమ బీరువాలు, టాయిలెట్లు బాత్రూం, వాటర్ ట్యాంక్ మొదలైనవి కల్పించి పూర్తి చేయాలని చర్చించారు. పత్తినాయక్ గ్రామపంచాయతీ పరిధిలో కొత్త ఆరోగ్య సబ్‌సెంటర్ నిర్మించాలని ప్రతిపాదనలను పంపాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి మెమోరాండాన్ని అందించారు.




## ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా రాజ్ కుమార్

**-ఒగ్గుకళా సేవా సమితి ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**మహాముత్తారం, జనవరి 19, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలం స్థంభంపల్లి గ్రామానికి చెందిన రవళి డిజిటల్స్ రాజ్ కుమార్‌కి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో జరిగిన ఒగ్గు కళా ఆత్మీయుల సన్మాన మహాసభలలో ఫోటోగ్రఫీ సేవలందించినందుకు గాను శ్రీ రాజరాజేశ్వర ఒగ్గుకళా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు గాదర్ల దేవరాజు, తెలంగాణ ఒగ్గు బిర్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒగ్గు ధర్మయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టరేట్ ఉస్తాద్ ఒగ్గు రవి చేతుల మీదుగా ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా గజమాలతో ఘనంగా సన్మానించినట్లు శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా శాతవాహన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మహాముత్తారం అధ్యక్షులు మహమ్మద్ గులాం పాషా, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్‌లు మాట్లాడుతూ..తమ మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్‌కి సన్మానం జరుగడం మాకు గర్వకారణం అని మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేశారు.

## ఓటర్ల నమోదుపై బూత్ స్థాయి సమావేశం

**కాటారం, జనవరి 19, ప్రభాతవార్త**

పెద్దపల్లి జిల్లా కలెక్టర్, మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ ఆదేశాల మేరకు నేడు, రేపు రెండు రోజుల పాటు ఓటర్ల నమోదుపై బూత్ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని కాటారం తహశీల్దార్ నాగరాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున బిఎల్ఓలు అందరూ ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, రాజకీయ పక్షాలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కావున 18సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటు నమోదు కార్యక్రమం, ఓటర్ జాబితాలో తప్పుల సవరణ, కావలసిన వారు నియోజకవర్గం మార్పుకోసం వంటి వాటికీ దరఖాస్తులను తీసుకోనున్నట్లు తెలిపారు.

## నేటి నుండి జిల్లాలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

**-జిల్లా సంక్షేమాధికారి ఇ.నాగేశ్వరరావు**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

నేటి నుండి జిల్లాలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి ఇ.నాగేశ్వరరావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలో నేటి నుండి 24వరకు బాలికల రక్షణ, అభివృద్ధి, వికాసంపై గ్రామ, మండల స్థాయిల్లో, వివిధ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రేపు కాటారం, 22న మల్హర్, 23న మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల్లో కార్యక్రమాలను నిర్వహిస్తామని, 24న జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని జిల్లా సంక్షేమాధికారి తెలిపారు. జిల్లాలో జిల్లా, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో, విద్యా రంగంలో, సామాజిక సేవలో ప్రతిభ కనబరిచిన బాలికలను ఈనెల 24న ఏర్పాటు చేసే కార్యక్రమంలో సన్మానిస్తామని జిల్లా సంక్షేమాధికారి ఇ.నాగేశ్వరరావు తెలిపారు.

# బాలవికాస పతకాలు ఆలోచనలు రేకేత్తిస్తాయి

-స్వచ్ఛంద సంస్థలకు

ఆదర్శం బాలవికాస

ప్రభాతవార్త- సుబేదారి:

ఫాతిమనగర్‌లోని పిడిటిసి ట్రైనింగ్ సెంటర్లో సమర్థ సుస్థిరాభివృద్ధి అనే అంశం పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ వినూత్న కార్యక్రమం చేపట్టిన అది బాలవికాస నుండే ప్రారంభమవుతుందని అన్నారు. మహిళా పథకమైన, చెరువు, పూడికతీత పనైనా, అనాథ పిల్లలు, వాటర్ ప్లాంట్లు, మరుగుదొడ్ల నిర్మాణం లాంటి మరెన్నో ఉన్నాయని అన్నారు. బాలవికాస వినూత్న ఒరవడితో, ప్రజల భాగస్వామ్యంతో, పరిస్థితులకు అనుగుణంగా, స్థానిక వనరులను వినియోగించుకొని పతకాలను రూపొందించి ఎన్నో సమస్యలను పరిష్కరిస్తు అంతమందికి మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. వివిధ శిక్షణాల ద్వారా సామాన్య ప్రజలను ఉత్తేజపరిచి గొప్ప నాయకులుగా తయారు చేసే సంస్థ బాలవికాస అన్నారు. వితంతు విముక్తి ఉద్యమం ద్వారా మూడ నమ్మకాలను ప్రారదోలడంలో బాలవికాస చేస్తున్న కృషి అభినందనీయం. భవిష్యత్తులో వినూత్నమైన ఆలోచనలతో మరిన్ని పథకాలను రూపకల్పన చేయాలని ప్రభుత్వ తరుపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. 47 సంవత్సరాల నుండి ఇలాంటి ప్రజా ఉపయోగకర కార్యక్రమాలు చేపడుతున్న సంస్థ వ్యవస్థాపకురాలు బాల థెరిస్సా సేవలు అభినందనీయులని అన్నారు. ఈ టిపిసిసి ఎస్‌సి డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ ఎంపి ఆనంద్, కార్యక్రమంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ చీఫ్ ఇంజనీర్ డాక్టర్ శ్రీధర్, రాష్ట్ర పునరుద్ధరణ



ఇందర వనరుల అభివృద్ధి సంస్థ వరంగల్ మేనేజర్ మహేందర్‌రెడ్డి, బాలవికాస సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సింగారెడ్డిశౌరిరెడ్డి, బాలవికాస ఫెడరేషన్ డైరెక్టర్ కేడం లింగమూర్తి, సోఫార్, కెనడా ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ శోభ, బాలవికాస అధ్యక్షులు నోముల ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు బాసాని మర్రిరెడ్డి, సంస్థప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోండి

-బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం

వినయ్‌భాస్కర్

ప్రభాతవార్త- సుబేదారి:

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి హనుమకొండ బాలస ముద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్, బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.



ఇందుకోసం ఆధార్ కార్డు జిరాక్స్, డిగ్రీ జిరాక్స్, ఒక పాస్‌ఫోటోను ఉపయోగించి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 6వ తేది వరకు గడువు ఉన్నందున 2020 అక్టోబర్ 31వ తేది లోపు డిగ్రీ పూర్తి అయినటువంటి పట్టభద్రు లంతా కూడా ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అన్నారు. ఎవరికైనా అసౌకర్యం ఉండి ఓటు హక్కు నమోదు కోసం ఇబ్బంది పడినట్లయితే బిఆర్‌ఎస్ పార్టీ హనుమకొండ కార్యాలయంలో ఫామ్ 18 ఉంటుంది కాబట్టి అందులో వారి వివరాలను రాసి ఇచ్చినట్లయితే ఓటు హక్కు కోసం ఆన్‌లైన్లో దరఖాస్తు చేస్తామని తెలిపారు. కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఫార్మ్స్ తీసుకొని నింపవచ్చని తెలిపారు. పట్టభద్రులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ సుందం రాజ్‌యాదవ్, కార్పొరేటర్ ఎలకంటి రాములు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పులి రజనీకాంత్, జానకిరాములు, సదాంత్, సదానందం, శ్రీధర్, శ్రీకాంత్, పరశురాములు వేణు, భీమ్‌రాజ్, వెంకన్న, రవీందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



ప్రభాతవార్త- కరీమాబాద్

దివ్యాంగులు సమాజంలో ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యల పరిష్కార దిశగా కలిసికట్టుగా కృషి చేయాలని నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ అన్నారు. శుక్రవారం గౌరవ అధ్యక్షులు అంబటి రాజేందర్‌ల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కమిటీ వరంగల్ జిల్లా డీడబ్ల్యూవో శారదని కలిసి దివ్యాంగుల సమస్యలను గుర్చి వివరించారు. అనంతరం 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌లో 2016 దివ్యాంగుల చట్టం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి గై.సతీష్, కోశాధికారి బత్తిని రాజు, ఉపాధ్యక్షులు పాకాల మనోహర్, బిల్ల రమేష్, మహిళ కార్యదర్శులు అడ్లూరి వాణి, సంగీ సునీత, అబ్దుల్, షబ్బీర్, నీలం రాజు, కార్యవర్గ సభ్యులు అశోక్, వంశీ, రమేష్, మహేష్, సాయిరాం, శివరాం, ఎఫ్‌ఆర్‌వో అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గంట రవికుమార్

ప్రభాతవార్త-కరీమాబాద్:



శివనగర్ వాస్తవ్యులు గంట రవికుమార్‌ను భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ప్రకటించారు. జీఆర్‌కే గ్రూప్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవిని బడుగు బలహీన వర్గాల సమస్యలపై పోరాటం చేస్తానని తెలియజేశారు. బిజెపి కేంద్ర సభ్యులకు, రాష్ట్ర బిజెపి నాయకులకు వార్త దినపత్రిక ద్వారా ధన్యవాదాలు తెలిపారు.

## కేయూ వీసీని కలిసిన షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ డైరెక్టర్

ఎడ్యుకేషన్ కేయూ,

జనవరి 19 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ వరంగల్ ఉమ్మడి జిల్లా శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.జగన్‌మోహన్ కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌గా ఎన్నికైనందుకు జగన్మోహన్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు. ఉద్యోగరీత్యా నిరుద్యోగ యువతీ యువకులకు మంచి సేవలు అందిస్తానని అనుకుంటున్నానని, ఇంకా మున్ముందు మంచిస్థానాలు ఉండాలని కోరుకుంటున్నట్లు తన అభిప్రాయం వ్యక్తంచేశారు.

## వీరభద్ర స్వామి దేవాలయ అర్చకులు అనారోగ్యంతో మృతి



భీమదేవరపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ ప్రసిద్ధిగాంచిన వీరభద్రస్వామి వారి దేవాలయ అర్చకులు అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం అర్ధరాత్రి ఆలయ అర్చకులు నందనం సదానందనం అర్చకులుగా గత కొన్ని సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్నారు. హఠాత్తుగా మృతి చెందడంతో ఆలయ ఈవో కిషన్ రావు ఆలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.




## ప్రభుత్వం పట్టాలిస్తే.. దళారులు అమ్ముకుంటున్నారు..!

-జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, కమీషనర్‌కు ఫిర్యాదులు

-న్యాయం చేయాలని రాజుపేట వాసుల వినతి



పరకాల, జనవరి 19, ప్రభాతవార్త

పరకాల పురపాలక సంఘం 6వ వార్డు కౌన్సిలర్ పరిధిలోని రాజుపేట గ్రామంలో నిరుపేదలకు పంపిణి చేసిన భూమిని కొందరు దళారులు అమ్ముకుంటున్నారు. ఈ పట్టాలు పొందిన నివాస స్థలం నిరుపేదలు, స్థానిక కౌన్సిలర్ దామెర మొగిళితో కలిసి శుక్రవారం ఫిర్యాదు వినతిపత్రాలు అందజేశారు. 1966లో అప్పటి తహసీల్దార్ 100 మందికి పైగా లబ్ధిదారులకు పట్టాలు అందించారు. ఆ క్రమంలో సర్వే నెంబర్ 18లో నాలుగు ఎకరాలకు పైగా భూమిని కేటాయించారు. సమయంలో పట్టాలు ఇప్పించిన వ్యక్తి ఖర్చుల కింద డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో కొందరు ఎంతో కొంత ఇచ్చిన పట్టాలు తీసుకొని ఇల్లు నిర్మించుకున్నారు. కొన్ని రోజులకు అతను మృతి చెందాడు. దాంతో ఆ పట్టాలు అతని కూతురు వద్ద ఉండిపోయాయని తెలిపారు. ఆ పట్టాలు ఇవ్వమని అడగడానికి వెళ్లిన వారి పట్ల అరాచకానికి పాల్పడుతోందని పేర్కొన్నారు. అసైన్డ్ భూమి పట్టాలను తన పేరా దొంగ పత్రాలు సృష్టించి, వివిధ గ్రామాలకు విక్రయిస్తోంది. ఈ విషయంలో 2021 లోనే కమీషనర్‌కు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ అసైన్డ్ భూమిని లబ్ధిదారులకు అందించకుండా అక్రమంగా ఆక్రమణకు పాల్పడుతోందని ఆరోపించారు. పట్టాలు తమకు భూయాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు. అసైన్డ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని సుమారు 50 మంది అర్హులైన లబ్ధిదారులు జిల్లా కలెక్టర్, పరకాల ఎమ్మెల్యే తహసీల్దార్ మున్సిపల్ కమీషనర్‌లకు వేరువేరుగా ఫిర్యాదు, వినతిపత్రాలను సమర్పించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి బండి సంజయ్

ప్రభాతవార్త-బాలసముద్రం:

హనుమకొండ జిల్లా కమలాపూర్ యువ మోర్చ అధ్యక్షులు పుస్కూరి రాంబాబు తండ్రి కీర్తిశేషులు పుస్కూరి రమేష్ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసి ఈ రోజు రాంబాబును వారి కుటుంబ సభ్యులను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్, బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పరామర్శించి మృతిపట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గట్ల రవికమార్, జిల్లా మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజశ్రీ పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థిక లాభం

**పోషకాహార లోపం అరికట్టవచ్చు**

**రైతులకు లాభసాటిగా ఉంటుంది**

**కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన సైంటిస్ట్**

**ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ రాజన్న**

**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** రాజశ్రీ పెరటి కోళ్ల పెంపకంతో పోషకాహార లోపాన్ని అరికట్టడమే కాకుండా అదనపు ఆదాయం లభిస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. రాజన్న తెలిపారు. ములుగు మండలంలోని చిన్న గుంటూరుపల్లి గ్రామంలోని రైతులకు జిల్లా వెటర్నరీ అధికారి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో పెరటిలో పెంచుకోవడానికి ఆరు వారాల వయస్సు కలిగిన 2000 పెరటి కోళ్లను కృషి విజ్ఞాన కేంద్రం, మామునూరు పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం వారు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డా. రాజన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని రైతులు ఎక్కువగా పిండి పదార్థాలతో కూడిన ఆహారమే తీసుకోవడం మూలంగా వాళ్లలో ప్రోటీన్ లోపం ఎక్కువగా ఉంటుందని అన్నారు. అలాగే గర్భిణీలకు అవసరమైనటువంటి ప్రోటీన్ దొరకక పుట్టే పిల్లలు తక్కువ బరువు ఉండటం, ఎనీమియా తో బాధపడటం జరుగుతుందని ఆయన తెలిపారు. దీనిని నివారించేందుకు పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం వారు ఇంటి ఆవరణలో పెంచుకోవడానికి వీలైనటువంటి రాజశ్రీ కోళ్లను రూపొందించడం జరిగిందన్నారు. ఈ రాజశ్రీ కోళ్లను మామునూరు కెవికె వారు ఆరు వారాలపాటు పెంచి వాటికి అవసరమైన వ్యాధి నిరోధక టీకాలను ఇచ్చి వాటిని రైతులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి కుక్కలు, పిల్లులు, జంతువుల నుంచి కాపాడుకోవడానికి అనుకూలంగా వీటిలో శరీరం మధ్యస్థ పరిమాణంలో ఉండి, కాళ్లు పొడవుగా ఉంటాయని అన్నారు. వీటి ద్వారా వచ్చిన కోడి గుడ్లను వేరే కోళ్ల ద్వారా పొదిగించి కూడా పెంచుకోవచ్చని తెలిపారు. పొదిగించగా వచ్చినటువంటి కోడి పిల్లలను సుమారుగా ఒక పది రోజులు ఒక చిన్న ప్రదేశంలో ఉంచి వాటికి బల్బ్‌ను ఉంచినట్లయితే వాటికి కావాల్సిన



ఉష్ణోగ్రత అందుతుందని పేర్కొన్నారు. ఇన్ని లాభాలు ఉన్న రాజశ్రీ కోళ్ల పెంపకాన్ని ప్రజలు సద్వినియోగించుకొని అధిక ఆదాయాన్ని సమకూర్చుకోవాలని, పోషకాలు కల్గిన మాంసాన్ని పొందాలని తెలిపారు. స్థానిక పశువైద్య అధికారి డా. నవత మాట్లాడుతూ కోళ్లలో కొక్కెర వ్యాధి రాకుండా ఉండడానికి టీకాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. రాజన్న, శాస్త్రవేత్తలు డా. జె. శశాంక్, డా. జె. సాయి కిరణ్, వెటర్నరీ డా. ప్రియాంక, అభ్యుదయ రైతు అంజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడిగా బలరాం

**బిజెపి బలోపేతానికి కృషిచేస్తా**

**జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం**

**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడిగా ములుగు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రేమ్ నగర్ కు చెందిన సిరికొండ బలరాంను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ములుగుకు చెందిన బలరాం విద్యార్థి దశ నుండే ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా పనిచేశారు. బాబ్రీ కూల్చివేత ఘటనలో కర సేవకుడిగా పాల్గొని 15 రోజుల పాటు జైలు జీవితాన్ని అనుభవించారు. గతంలో బిజెపి ములుగు పట్టణ అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం సిరికొండ బలరాం నియోజకవర్గ కన్వీనర్‌గా కొనసాగుతున్న క్రమంలో ఆయనను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ములుగు జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకం పట్ల సహకరించిన అధినాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లాలోని ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తానని ఆయన



పేర్కొన్నారు. ములుగు జిల్లాలో బిజెపిని మరింత ముందుకు తీసుకుపోతానని అన్నారు. నియోజకవర్గంతో పాటు ములుగు జిల్లాలోని కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ ములుగులో ప్రతిపక్ష పార్టీ హోదాలో ప్రజల పక్షాన నిలబడతానని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో బలంగా ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశంలోనే అత్యంత బలమైన పార్టీగా ఎదిగిందని తెలిపారు. పేదల కోసం పనిచేసే పార్టీగా బిజెపికి పేరుందని, మోదీ పాలనలో భారతదేశం ప్రపంచ దేశాలలో మంచిపేరు గాంచిందని అన్నారు.

# రైతుల హమాలీ డబ్బుల మాటేమిటి..?

**4 ఏళ్లుగా విడుదల కాని హమాలీ డబ్బులు**

**హమాలీ డబ్బుల కోసం రైతుల ఎదురుచూపు**

**హమాలీ డబ్బులు చెల్లించాల్సింది నిర్వాహకులే**

**కొనుగోలు కేంద్రాల్లో హమాలీ డబ్బులు చెల్లిస్తున్న రైతులు**

**కొనుగోలు కేంద్రాల్లో ప్రతి సీజన్‌లో నష్టాలపాలవుతున్న రైతులు**

**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీ చార్జీలు నిర్వాహకులే చెల్లించాల్సి ఉండగా రైతులే చెల్లించాల్సిన పరిస్థితి గత కొన్నేళ్లుగా కొనసాగుతుంది. రైతుల నిస్సహాయతను ఆసరగా చేసుకున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు హమాలీ చార్జీలు రైతులే చెల్లించుకోవాలని అనడంతో విధిలేని పరిస్థితిలో రైతులే హమాలీ కూలీ డబ్బులు చెల్లిస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రతి సందర్భంలో అన్నదాతలను అడుగడుగున నిలువుదోపిడికి గురిచేస్తుండటంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాలలోకి వెళితే.., రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం గత పదిహేనేళ్ల క్రిందట సివిల్ సప్లై ఆధ్వర్యంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. సివిల్ సప్లై ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో పీఏసీఎస్, మహిళా సంఘాల ద్వారా, ఐటీడీఏల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు వడ్లు కొనుగోలు చేస్తుంది. వరి ధాన్యంకు కేంద్ర ప్రభుత్వం ఏ గ్రేడు, బి గ్రేడు కు ఒక ధరను నిర్ణయం చేసి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి వాటిని ఆయా జిల్లాలలోని రైస్ మిల్లులకు సిఎంఆర్ కోసం పంపిస్తారు. రైస్ మిల్లర్లు ధాన్యంను బియ్యం తయారుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి అవసరం మేరకు కొన్ని బియ్యం, కేంద్ర ప్రభుత్వానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా బియ్యం అందజేస్తారు. ఇదంతా రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఒక మంచి కార్యక్రమం. రైతులు పండించిన ధాన్యం నిబంధనల మేరకు తేమ, మట్టి లేకండా చేసిన తరువాత, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులకు గన్నీ బ్యాగులు ఇస్తారు. రైతులు గన్నీ బ్యాగుల్లో ధాన్యం నింపిన తరువాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన వరి ధాన్యంను హమాలీల ద్వారా కాంటా వేసుకొని రైతులకు ధాన్యం ముట్టిందని స్లిప్ ఇస్తారు. అయితే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇలా జరుగడం లేదు. సిఎంఆర్ మిల్లింగ్ కోసం ధాన్యం తీసుకునే ప్రారంభ సంవత్సరంలో సెంటర్‌కు రైతులు ధాన్యం తీసుకువస్తే కాంటా వేసుకుని హమాలీలకు డబ్బులు సెంటర్ నిర్వాహకులే చెల్లించే వారు. ఆ తరువాత కొద్ది సంవత్సరాలకు రైతుల నిస్సహాయతను చూసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు హమాలీల డబ్బులు మీరే చెల్లించాలని, ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చిన తరువాత తిరిగి మీ డబ్బులు ఇస్తామని చెప్పడంతో మొదట్లో వ్యతిరేకించిన రైతులు ఆ తరువాత నుండి హమాలీ డబ్బులు చెల్లిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీ డబ్బులు విడుదల చేసిన తరువాత రైతులకు ధాన్యం క్వాంటిటీని బట్టి వారికి డబ్బులు చెల్లించాలని, కానీ కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు రైతులను పిలిచి కొంత మందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం గత పదేళ్ల నుండి కొనుగోలు కేంద్రాలకు హమాలీ డబ్బులు ప్రభుత్వం చెల్లించిన వారు మాత్రం రైతులకు డబ్బులు తిరిగి చెల్లించడం లేదు. ప్రస్తుతం క్వింటాలుకు రూ. 44 చొప్పున హమాలీ చార్జీలు ఖరారు చేసిన ప్రభుత్వం గత నాలుగేళ్ల నుండి మాత్రం హమాలీ డబ్బులు ఇవ్వక తాత్సారం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగా రైతులకు రావాల్సిన పెండింగ్ హమాలీ చార్జీలు చెల్లిస్తారనే ఆశను వ్యక్తం చేస్తున్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా హమాలీ డబ్బులు విడుదల చేయాలని, వచ్చిన డబ్బులను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

# ములుగు వార్త

## లక్ష్మీదేవిపేటలో మంత్రి సీతక్కకు ఘన సన్మానం

**మారేడుగొండ చెరువు మరమ్మతు చేయాలని**

**మంత్రిని కోరిన గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి**

**వెంకటాపూర్, జనవరి 19, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క లక్ష్మీదేవిపేటలో మంత్రి పీఆర్వో బొమ్మకంటి రమేష్ ఇంట్లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరుకాగా గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి, వార్డు సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మారేడు గొండ చెరువును



వెంటనే మరమ్మతు చేయాలని, ఇటీవల చేపట్టిన పనుల బిల్లులు, పెండింగ్ బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సీతక్కను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు పున్నం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కుమార స్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ డబ్బులు ప్రభుత్వం నుండి రాలేదు

**సివిల్ సప్లై డిఎం రాములు**

**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కాంటాలు వేసినందుకు హమాలీలకు క్వింటాలుకు రూ. 44 లు ప్రభుత్వం ఖరారు చేసిందని ములుగు సివిల్ సప్లై డిఎం రాములు తెలిపారు. హమాలీ డబ్బుల గురించి




ఆయనను ప్రభాతవార్త సంప్రదించగా ఆయన స్పందించారు. గత కొన్నేళ్లుగా హమాలీ డబ్బులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు రాలేదని ఆయన తెలిపారు. వచ్చిన డబ్బులను విధిగా రైతులకు తిరిగి ఇవ్వాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## పదవ తరగతి ప్రత్యేక తరగతులను

**ఉపాధ్యాయులు పకడ్బందీగా నిర్వహించాలి**

**పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**సమగ్ర శిక్ష క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి**

**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** పదవ తరగతి లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సమగ్ర శిక్ష క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి అన్నారు. ములుగు



జిల్లా వెంకటాపూర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాలంపేట, జడ్పీహెచ్ఎస్ నర్సాపూర్ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులు నిర్వహణను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదవి అటు తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, అలాగే వారి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని బద్దం సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశపరీక్షకు 292 మంది

**గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త**

కేంద్రీయ నవోదయ విద్యాలయంలో ప్రవేశాల కొరకు ఈనెల 20న గూడూరు పరీక్షా కేంద్రం నుండి 292 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు హాజరు కానున్నారు. ఈమేరకు పరీక్షా కేంద్రంగా ఉండనున్న గూడూరు బాలుర ఉన్నతపాఠశాల భవనసముదాయాన్ని అందుకు సిద్ధం చేసారు. నవోదయ ప్రవేశ పరీక్షలకు గాను గూడూరు సెంటర్‌లో గూడూరు, నల్లబెల్లి, ఖానాపురం, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన 292 మంది విద్యార్థులు హాజరు కానున్నారని పరీక్షా కేంద్రం సూపరిండెంట్‌గా వ్యవహరిస్తున్న ఆ పాఠశాల హెచ్ఎం చీర భిక్షపతి తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్ష ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు కొనసాగుతుందని, కేంద్రానికి 11.30 తర్వాత ఆలస్యంగా వచ్చే విద్యార్థులను ఎట్టి పరిస్థితిలో పరీక్షకు అనుమతించబోమని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ అడ్మిట్ కార్డులు విధిగా తమ వెంట తెచ్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రం నిర్వహణకు 14 మంది ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించడం జరిగిందని, డిపార్ట్‌మెంటల్ అధికారిగా ఫరూక్ వ్యవహరించనున్నారని భిక్షపతి తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేస్తే సహించం

**-ములుగు జిల్లా జాయింట్ సెక్రెటరీ జనగం దుర్గారావు**

**ప్రభాతవార్త కన్నాయిగూడెం:**

కన్నాయిగూడెం మండలంలో వర్కింగ్ జర్నలిస్టులను కొందరు పెట్టుబడిదారులు, అసాంఘిక శక్తులు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్టు సమాచారం ఉందని, అదే కనుక జరుగుతే ఊరుకునేది లేదని ములుగు జిల్లా జాయింట్ సెక్రెటరీ జనగాం దుర్గారావు అన్నారు. మండలంలో ప్రజల సమస్యలపై మండలంలో జరిగే, అవినీతి అన్యాయాలు అసాంఘిక కార్యక్రమాలపై వర్కింగ్ జర్నలిస్టులు కథనాలు వెలువరుస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్యగా వారధిగా ఉంటారని ప్రకటనలో తెలిపారు. మండలంలో అవినీతిపరులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ ప్రశ్నించిన వర్కింగ్ జర్నలిస్టులను బెదిరింపులకు పూనుకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు



**ప్రభాతవార్త కన్నాయిగూడెం:**

కన్నాయిగూడెం మండలంలో పలు ఫర్టిలైజర్ షాపుల్లో ఏడీఏ శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి కోరక జై సింగ్ తనిఖీలు నిర్వహించారు. ఫర్టిలైజర్ షాపుల్లో స్టాక్ రిజిస్టర్‌లను బిల్ బుక్స్ స్టాక్ బోర్డులను పరిశీలించారు. అనంతరం ఏటూరునాగారం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీధర్ మాట్లాడుతూ.. మండలంలో ఫర్టిలైజర్ యజమానులు అనుమతులేని బయో మందులు అమ్మితే ఇన్సెక్టిసైడ్ యాక్ట్ 1968 ప్రకారం ఫర్టిలైజర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నలుగురు యువకులపై కేసు నమోదు




**ఐనవోలు, జనవరి19,ప్రభాతవార్త**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన నలుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఐనవోలు ఎస్సై గైకెడి అనిల్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఐనవోలు మండల కేంద్రంలో గల బ్యాంక్ ఆఫ్ బరోడా సమీపంలో యువకులు మద్యం సేవిస్తుండగా వారిని పట్టుకుని కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధమని సూచించారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరంకనకయ్య



**గార్ల, జనవరి19 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన ప్రముఖ దినపత్రిక విలేకరి షేక్ బుడాన్ కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి,లు మండల నాయకులతో కలిసి నూతన వధువరూలను దీవించారు. జీవితంలో కష్టాలు సుఖాలు సమపాలల్లో స్వీకరిస్తు నూతన వివాహ బందాన్ని గట్టిపరుస్తు జీవితకాలం అన్యోన్యంగా గడపాలని ఆయన ఈసందర్భంగా సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, ఎంపిటిసి భట్టు నాగరాజు, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, నాయకులు చాంద్‌మల్, తదితరులున్నారు.

## రక్తదాన శిబిరం కి ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం ముత్యంపేటలో ఈనెల 23న నేతాజీ జయంతి సందర్భంగా నిర్వహించే మెగా రక్తదాన శిబిరంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకావాల్సిందిగా కోరుతూ శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను స్థానిక కాంగ్రెస్ నాయకులు, నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు కలిసి రక్తదాన శిబిరం ఆహ్వాన పత్రికను అందజేశారు.

## పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి : హరి అశోక్‌కుమార్



**కోరుట్ల, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను నుండి మినహాయించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు చేయాలని కోరుతూ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో కోరుట్ల డివిజన్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండల శాఖల పెన్షనర్స్ అసోసియేషన్‌ల ప్రతినిధులు కోరుట్ల డివిజన్ ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో సమావేశమై ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు పోస్ట్ కార్డుపై వినతులు రాసి ఆ కార్డులను ప్రదర్శిస్తూ ఆదాయపు పన్ను నుండి మినహాయించాలని ప్రధానమంత్రిని కోరుతూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం, హన్మంత్‌రెడ్డి, యాకూబ్, పబ్బా శివానందం, గండేటి రాజమోహన్, లక్ష్మీనారాయణ, సైపొద్దీన్, చిలుక గంగారాం, స్వామి, లక్ష్మీకాంతం, ముల్కయ్య, రాజయ్య, గోపాల్‌రు, శ్రీరాములు, సాదిక్ అలీ, నారాయణ, ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీరభద్ర బ్రహ్మోత్సవాల సహకరించిన వారికి ధన్యవాదాలు

**-ఈవో కిషన్ రావు**



**భీమదేవరపల్లి ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర బ్రహ్మోత్స వాలకు సహకరించిన వారికి కిషన్ రావు ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడుతూ.. ఈనెల 10న ప్రారంభమైన వీరభద్ర బ్రహ్మోత్స వాలకు పోలీస్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామపంచాయతీ సిబ్బంది, టూరిజం విద్యుత్ శాఖ, ఫైర్ సిబ్బంది, రెవెన్యూ మండల సంబంధ శాఖలన్ని వీటితో పాటు పాత్రికేయులు బ్రహ్మోత్సవ విజయవంతం సహకరించిన ప్రజాప్రతినిధులకు, భక్తులకు, ఆలయ సిబ్బందికి, అర్చకులకు ధన్యవాదాలు తెలిపారు.

## నిట్‌లో టెక్నోజియాన్ ప్రారంభోత్సవం



**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

నిట్ వరంగల్‌లోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో టెక్నోజియాన్‌ను డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హరికృష్ణ, ఫ్యాకల్టీ అడ్వైజర్ ప్రొఫెసర్ హరినాథ్‌రెడ్డి, సమక్షంలో ప్రొఫెసర్ వి.టి.సోమశేఖర్, డీన్ రిసెర్చ్, కన్సల్టెన్సీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేసిన విద్యార్థి నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి టెక్నికల్ ఫెస్ట్‌ల వల్ల ఒకరి నుంచి ఒకరు నేర్చుకునే అవకాశం ఉంటుందని రానున్న రెండు రోజుల్లో టెక్నోజియాన్ ఒక ముఖ్యమైన లెర్నింగ్ ప్లేస్‌గా మారాలని ఆకాంక్షించారు. అనివార్య కారణాల వల్ల కలెక్టర్ సిక్తాపట్నాయక్ హన్మకొండ కలెక్టర్ ఈ కార్యక్రమం ప్రారంభోత్స వానికి రాలేకపోయారని అయితే ఈ కార్యక్రమాన్ని విజయవంతం అవ్వాలని ఆమె ఆకాంక్షించారు. అని డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి కార్యదర్శులు, నిర్వాహకులు సమన్వయం చేశారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కేసముద్రం, జనవరి 19, ప్రభాతవార్త**

కేసముద్రం లయన్స్‌క్లబ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో హంగర్ రిలీఫ్ కార్యక్రమం కింద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్లబ్ సభ్యుడు కట్కూరి శ్రీనివాస్ అన్నదాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్‌కుమార్‌తో పాటు చంద్రశేఖర్, శ్రీరాములు, నర్సయ్య, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశపరీక్షకు 292 మంది

**గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త**

కేంద్రీయ నవోదయ విద్యాలయంలో ప్రవేశాల కొరకు ఈనెల 20న గూడూరు పరీక్షా కేంద్రం నుండి 292 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలకు హాజరు కానున్నారు. ఈమేరకు పరీక్షా కేంద్రంగా ఉండనున్న గూడూరు బాలుర ఉన్నతపాఠశాల భవనసముదాయాన్ని అందుకు సిద్ధం చేసారు. నవోదయ ప్రవేశ పరీక్షలకు గాను గూడూరు సెంటర్‌లో గూడూరు, నల్లబెల్లి, ఖానాపురం, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన 292 మంది విద్యార్థులు హాజరు కానున్నారని పరీక్షా కేంద్రం సూపరిండెంట్‌గా వ్యవహరిస్తున్న ఆ పాఠశాల హెచ్ చీర భిక్షపతి తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్ష ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు కొనసాగుతుందని, కేంద్రానికి 11.30 తర్వాత ఆలస్యంగా వచ్చే విద్యార్థులను ఎట్టి పరిస్థితిలో పరీక్షకు అనుమతించబోమని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ అడ్మిట్ కార్డులు విధిగా తమ వెంట తెచ్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రం నిర్వహణకు 14 మంది ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించడం జరిగిందని, డిపార్ట్‌మెంటల్ అధికారిగా ఫరూక్ వ్యవహరించనున్నారని భిక్షపతి తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

*మహబూబాబాద్,జనవరి19,(ప్రభాతవార్త)*

ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకొని స్వీకరిస్తున్న ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధనపు కలెక్టర్ డేవిడ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు కల్పించేందుకు ఫామ్-18 ద్వారా స్వీకరించడం జరుగుతుందని ఆన్‌లైన్ ద్వారాగాని ఆఫ్‌లైన్ ద్వారా గాని అందజేయవచ్చన్నారు. ప్రధానంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు పొందేందుకు డిగ్రీ ఉత్తీర్ణత కావాల్సి ఉందని ఓటుహక్కు నమోదు తేదికి మూడు



సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలన్నారు. రెవెన్యూ అధికారులు ధరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పరిశీలన చేయాలని ఆధార్‌కార్డు లేకపోయినా ఫోటో తీసుకోవాలని, ఎపిక్‌కార్డు నెంబర్ కూడా ధరఖాస్తులో నమోదు చేయాలన్నారు. ఫిబ్రవరి 6న చివరి తేదీ అని ఓటర్ల జాబితా ఏప్రిల్ 4న ప్రచురించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 24 నుండి మార్చి 14లోపు తెలియజేయాలన్నారు. జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వృద్ధ ఓటర్లను సన్మానించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లకు ఎపిక్‌కార్డులు అందిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, డోర్నకల్ ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, 18మండలాల తహశీల్దార్లు, ఉప తహశీల్దార్లు పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్టు



**-ఐదు లక్షల సొత్తు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన డీసీపీ రవీందర్**

*నర్సంపేట, జనవరి 19, (ప్రభాతవార్త)*

తాళాలు వేసిన ఇండ్లను టార్గెట్‌గా చేసి బంగారు వెండి నగలతో పాటు నగదును దొంగలించిన దొంగల ముఠాను స్థానిక పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వెల్లడించారు. ఖానాపురం గ్రామానికి చెందిన మడిపెద్ది వినయ్, కొక్కుల నవీన్ నర్సంపేటకు చెందిన గాదెం సాయికుమార్ అనే ముగ్గురు వ్యక్తులు తాగుడు, జల్సాలకు అలవాటు పడి చేతుల్లో డబ్బులు లేకపోవడంతో దొంగతనానికి పాల్పడ్డారని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ నెల 15న ముగ్గురు కలిసి ఖానాపురం గ్రామానికి చెందిన కుసుమ దినేష్ కుటుంబ సభ్యులు వేముల వాడ జాతరకు వెళ్లగా అర్ధరాత్రి ఇంట్లో చొరబడి బంగారు వెండి వస్తువులు దొంగలించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ నెల 17న రాత్రిపూట నర్సంపేట పట్టణంలోని టీచర్స్ కాలనీలో రెండు ఇండ్లకు తాళాలు వేసి ఉండటాన్ని చూసి మొదట ఇంటిలోకి గోడ దూకి వెళ్లారు. ఇనుప రాడ్డుతో తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరువాలో రూపాయలు మూడు లక్షల నగదును దొంగలించారు. అదేవిధంగా పక్కింటికి తాళం వేసి ఉండగా అదికూడా గమనించి రాడ్డుతో తాళం పగలకొట్టి వెండిపల్లెం, వెండి తాంబూళం, జత వెండిపట్టీలు పూజా సామానుతో పాటు బంగారు వస్తువులను అపహరించు కుపోయారు. శుక్రవారం ఈ నగలను ముగ్గురు విక్రయించడానికి వరంగల్‌కు వెళ్తుండగా పాఖాల బ్రిడ్జి వద్ద పోలీసులు వారిని పట్టుకొని సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దొంగలను పట్టుకున్న పోలీసులకు డీసీపీ నగదు పారితోషికాన్ని అందజేశారు. ఈ సమావేశంలో ఏసీపీ తిరుమల్, సిఐలు రవికుమార్, కిషన్, స్థానిక ఎస్ఐలు రవి, సిహెచ్ రాజుతో పాటు ఖానాపురం ఎస్ఐ మాధవ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



అందరు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26న ఉదయం పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్‌లో ఆవరణలో జరుగు గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం ఉంటుందని అన్నారు. పోలీస్‌శాఖ సమన్వయంతో బ్యారికేడింగ్, పార్కింగ్, వేదిక ఏర్పాటుతో పాటు లోపల, వెలుపలికి వెళ్లే దారిని లెవలింగ్ చేయవల్సిందిగా ఆర్‌అండ్‌బి అధికారులను సూచించారు. వేదికను పలు రంగు పూలతో అందరు అలంకరించాలని ఉద్యానశాఖ అధికారికి, విద్యుత్తులో ఎలాంటి అంతరాయం కలకుండా చూడవలిసిందిగా విద్యుత్‌శాఖాధికారికి ఆదేశించారు. పట్టణమంతా శుభ్రంగా ఉండేలా చూడాలని మైదానంలో వాటరింగ్ చేయాలని, సూచించారు. జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ సందేశం రూపొందించవలసిందిగా డీపీఆర్వోను ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులచే దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించాలని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికను ముద్రించి అతిథులను స్వాతంత్ర్య సమరయోధులను ఆహ్వానించి సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అంబులెన్స్‌ను సిద్ధం ఉంచవల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, అగ్నిమాక వాహనాలు సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులను యువను సమీకరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, మహేందర్‌జీ, ట్రైని కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్వో వైవి.గణేష్, డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్, డీపీవో జగదీశ్వర్, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ అధ్యక్షతన అట్రాసిటీ సమావేశం

**-దళితులపై జరుగుతున్న దాడులపై చర్చ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశాన్ని నిర్వహించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి డి.సునీత తెలిపారు. భూపాలపల్లి, కాటారం డివిజన్లలోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై చర్చించినట్లు తెలిపారు. ఇట్టి సమావేశంలో దళితులపై జరుగుతున్న దాడులు, కేసుల గూర్చి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులతో చర్చించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్, సీపీఓ శామ్యూల్, డిపిఒ ఆశాలత, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారిణి డి.సునీత, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు అద్దూరి రాములు, గడ్డం రామ్మోహన్ రెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, తహశీల్దార్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాళపల్లి భద్రయ్య, బొడ రాజు, సంతోష్ నాయక్, సారయన, సూర్యదేవర వనిత పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ నిర్మాణంపై రైల్వే చీఫ్‌ను కలసిన ఎమ్మెల్యే

*మహబూబాబాద్,జనవరి19,(ప్రభాతవార్త)*



మహబూబాబాద్‌లో నూతనంగా నిర్మించే ఫ్లైఓవర్ రైల్వే లైను మీద నుండి వెళ్తున్నందున శుక్రవారం రైల్వే చీఫ్‌ను హైద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కలిసి విన్నవించారు. అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రైల్వే చీఫ్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.

# ఆయిల్ ఫాం సాగుతో రైతులకు అధిక లాభాలు

**ఎస్సీ ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ**

**జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్**

*వెంకటాపూర్, జనవరి 19, (ప్రభాతవార్త) :*



ఆయిల్ ఫాం సాగుతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చునని జిల్లా వ్యవసాయాధికారి ఎమ్డీ. గౌస్ హైదర్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలోని ఆయిల్ ఫాం పంటను సహాయ వ్యవసాయ సంచాలకులు కె. శ్రీపాల్ తో కలిసి ఆయన సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ ఇస్తారని, ఇతరులకు 90 శాతం సబ్సిడీ లో డ్రిప్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆయిల్ ఫాం సాగు చేసే రైతులకు ఎకరాకు 57 మొక్కలు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అంతర పంటలకు యాజమాన్యం, ఎరువులకు నాలుగు సంవత్సరాల పాటు ఎకరాకు రూ. 4200 లు రైతుల ఖాతాలో జమచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయిల్ ఫాం సాగుచేయాల్సిన రైతులు వ్యవసాయ విస్తరణాధికారులకు గాని ఉద్యానవన శాఖ అధికారులకు గాని, ఉద్యానవన శాఖ అధికారులకు గాని దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం. కళ్యాణి, వ్యవసాయ విస్తరణాధికారి సిహెచ్. కావ్య, రైతులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో జరిగే సమీక్ష సమావేశానికి ములుగు అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*ములుగు. జనవరి 19, (ప్రభాతవార్త) :*



ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమీక్షా సమావేశానికి ములుగు నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పీఓ. అంకిత్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.వేణు గోపాల్ తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జీ మంత్రి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ మరియు అటవీశాఖ, దేవాదాయల శాఖ మంత్రి కొండ సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కలు శనివారం హనుమకొండ ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీలతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని ఆమె పేర్కొన్నారు. ములుగు జిల్లాలో వివిధ శాఖల ద్వారా కొనసాగుతున్న అభివృద్ధి కార్యకలాపాలు, పనులు, అవసరమగు ఇతర ప్రతిపాదిత పనుల గురించి ప్రణాళికలు సిద్ధం చేసి ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశానికి నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మిషన్ భగీరథ, రోడ్లు అండ్ భవనాల శాఖ, జాతీయ రహదారులు, ఐటిడిఏ, గృహ నిర్మాణ శాఖ, పోలీసు శాఖ, అటవీశాఖ, ఎండోమెంట్ శాఖ, మేడారం జాతరలో వివిధ శాఖల ద్వారా పనులు చేపడుతున్న శాఖాధికారులు నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ కె. సత్యపాల్ రెడ్డి, సీఈఓ ప్రసూన రాణి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య, ఈఈ పీఆర్ వెంకటేశ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేద్దాం

**- వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌షా**

ప్రభాతవార్త(ప్రతినిధి- హన్మకొండ:

ప్రభుత్వ విభాగాల సమన్వయంతో పాటు ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాల నివారణకై పని చేద్దామని వరంగల్ పోలీస్ కమీషనర్ అధి కారులకు సూచించారు. ఈ నెల 15వ తేది నుండి వచ్చే నెల ఫిబ్రవరి 14వ తేది వరకు నిర్వ హించబడే జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాలను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ అధ్యక్షతన వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యా లయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయ బడింది. రాష్ట్ర రోడ్డు రవాణా విభాగం, పోలీస్ అధికారులు, స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్, బులియన్ మార్కెట్ ఇతర వ్యాపార సముదా యాలకు చెందిన కార్యవర్గ సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో వరంగల్ కమీషనర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గంటకు యాభైకి పైగా రోడ్డు



ప్రమాదాలు జరుగుతుంటే ఇందులో 19 మంది మరణిస్తున్నారని, ఇందు కోసం హైస్పీడ్ వాహనాల విని యోగంలో వాహన దారులతో పాటు వారి కుటుంబ సభ్యు లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించా లని, అలాగే అతివేగం, మద్యం సేవించి వాహ నాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడం లాంటి చర్యలకు వాహన దారులు పాల్పడ కుండా కళాశాల విద్యార్థులతో పాటు, ప్రజలకు అవగాహన తరగ తులను నిర్వ హించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై జాతీయ, స్టేట్ ప్రధాన రోడ్డు మార్గాలకు కలిపే రోడ్లకు అనుసంధానమైన గ్రామాల్లో రోడ్ల సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమా దాలు జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా మరణాల శాతాన్ని తగ్గించగలమని. ప్యాసింజర్ వాహనల దారుల్లో మార్పు వచ్చే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకో వాలని పోలీస్ కమీషనర్‌కు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ పురుషోత్తం, ఆర్టీవో రంగారావు, ఏసీపీలు జితేందర్‌రెడ్డి, రమేష్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు వెంకన్న, సీతారెడ్డి, సుజాత, యందివిలు రమేష్‌రాథోడ్, రవీందర్, స్వర్ణలత, షాలిని, ఫహిమా, శ్రీనివాస్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిలియన్ మార్కెట్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌తో ఇతర వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# అమ్మవారిపేటలో జరిగే జాతరకు ఏర్పాట్లు చేయండి

**అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించండి**

**జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**అమ్మవారిపేట ఎఫ్ఎస్‌టిపి నిర్మాణ పనుల పరిశీలన**

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

వచ్చే ఫిబ్రవరి 20న అమ్మవారిపేటలో జరిగే సమ్మక్క, సారలమ్మ జాతరకు భక్తులకు సౌక ర్యార్థం ఏర్పాట్లు చేయాలని జిడబ్ల్యు ఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదే శించారు. అమ్మవారిపేటలో జరిగే సమ్మక్క, సార లమ్మ ప్రాంతాన్ని ఆయన శుక్రవారం పరిశీ లించారు. భక్తులకు ఇబ్బందులకు కలగకుండా కనీస సౌకర్యాలైన మంచినీటి సరఫరా, లైటింగ్, అంతర్గత రహదారి మరమ్మతులు, పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అమ్మవారిపేటలో కొనసాగుతున్న 150 ఎంఎల్‌డి, ఎఫ్ఎస్‌టిపి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, సివిల్ పనులు పూర్త య్యాయని, యంత్రాలు బిగించి త్వరితగా పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రేటర్ వరంగల్ పరిధిలోని బాలసముద్రం, రాంనగర్, కిషన్‌పుర, అలంకార్, యాదవ నగర్, రెడ్డి కాలనీ, విద్యానగర్, వికాస్ నగర్, భవాని నగర్, వడ్డేపల్లి, ఎక్సైజ్ కాలనీ, టీచర్స్ కాలనీ, ప్రకాశ్‌రెడ్డిపేట తదితర ప్రాంతాల్లో అనధి



కారికంగా అక్రమంగా నిర్మాణాలను ప్రహారీ గోడలను పరిశీలించి తక్షణమే తొలగించాల్సిందిగా పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, ఎసిపి శ్రీనివాసరావు, డిఇ సంతోష్‌బాబు, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ విధానాల అధ్యయానికి నగరంలో జాపన్ బృందం పర్యటన

**మేయర్‌తో భేటీ అయిన జపాన్ ప్రతినిధి బృందం**

**నగరంలో చేపడుతున్న శానిటేషన్ విధానాలను వివరించిన మేయర్**

**బృంద సభ్యులను సత్కరించిన మేయర్**

పోచమ్మ మైదాన్, జనవరి 19, ప్రభాతవార్త

వరంగల్ మహానగరంలో అమలు చేస్తున్న శానిటేషన్ విధానాల అధ్యయానికి జపాన్‌కు చెందిన ద్విచక్ర బృందం శుక్రవారం నగరంలో పర్య టించింది. కార్యాక్రమంలో భాగంగా బల్దియా ప్రధాన కార్యా లయంలో నగర మేయర్ గుండు సుధారాణిని బృంద సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మేయర్ గుండు సుధారాణి గ్రేటర్ వరంగల్‌లో అమలు



చేస్తున్న అత్యాధునిక శానిటేషన్ పద్ధతులను తెలియజేస్తూ జపాన్ శానిటేషన్ కౌన్సిల్ అసోసియేషన్ నుంచి ఇద్దరు సభ్యుల బృందం నగరంలో పర్యటించడం జరిగిందని, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడిబి) వారు అందజేసిన అసైన్మెంట్‌ను అధ్యయనం చేయడానికి బృంద సభ్యులు నగరానికి వచ్చారు. ఇందులో భాగంగా జిడబ్ల్యుఎంసి నిర్వహిస్తున్న మలశుద్ధి నిర్వహణ (ఎఫ్ఎస్‌టిపి)ల అధ్యయనంలో భాగంగా అమ్మ వారిపేటలో గల కేంద్రాన్ని సందర్శించారు. ప్లాంట్ ట్రీట్‌మెంట్‌ల సామర్థ్యం ఎంత, నిర్వహణ చేసే వారు, విధి విధానాలను అడిగి తెలుసు కోవడం జరిగిందని, ఉత్పత్తి అయ్యే సహ ఉత్ప నాల గురించి వివరించామని, అంత్య ఉత్పన్నాల వినియోగం వంటి అంశాలను అధ్యయనం చేయడానికి నగరానికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. అమ్మవారిపేటలో మరో 150 ఎంఎల్‌డి ఎఫ్ఎస్‌టిపి త్వరలో వినియోగంలోకి వస్తుందని మేయర్ తెలిపారు. ఈ నేపథ్యంలో బల్దియాలో పారిశుధ్య నిర్వహణ తీరును బృందం ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జపాన్ బృంద సభ్యులను మేయర్ శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కోఆపరేషన్ అండ్ ప్రాజెక్టు డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ కతఘ్ను యోషి సుడో, ఇంటర్నేషనల్ ఎఫైర్స్ మేనేజర్ డా.ఫ్రైర్ ప్లేమండ్‌తో పాటు అస్కి ప్రతినిధి డా.రాజ్‌మోహన్ రెడ్డి, సభ్యులు అవినాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## సీఎం రిలీఫ్‌ఫండ్‌ను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-బాలసముద్రం:



హన్మకొండ ఆరవ డివిజన్ బొక్కలగడ్డకు చెందిన అబ్దుల్ ఖాదిర్ మొహమ్మద అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేరడం జరిగింది. హాస్పిటల్ వైద్యులు అతని వైద్య ఖర్చులకు 5 లక్షల ఖు అవుతాయని చెప్పడంతో బాధితులు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని కలిసి తమ సమస్యను విన్నవించగా వెంటనే వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సీఎం సహాయనిధి కింద రెండు లక్షల50వేల రూపాయల వైద్య ఖర్చుల కొరకు మంజూరు చేసి కుటుంబ సభ్యులు కూతురు ఆయేషా సిద్దిఖీకి అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, డివిజన్ అధ్యక్షుడు అగర్గిది శివాజీ, వరంగల్ వెస్ట్ సోషల్ మీడియా కార్యదర్శి బొమ్మతి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధు కుటుంబానికి అన్నివిధాల సహకారం అందిస్తా

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 ప్రభాతవార్త :

ఇటీవల మరణించిన కేయూ ఉద్యోగి మధు కుటుంబానికి అన్నివిధాల



సహాయ సహకారాలు అందచేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కాకతీయ యూనివర్సిటీ వీసీ తాటికొండ రమేష్‌ను కలిసారు. ఈసందర్భంగా ఉద్యోగి మధు విషయంతోపాటు పలు విషయాలను చర్చించారు. 16కోట్ల న్యాక్ 2023 బడ్జెట్‌పై శ్వేతపత్రం విడుదల చేయాలని తెలిపారు. అదేవిధంగా రేణుకశక్తి సొసైటీ జీఎస్‌టీ పీఎఫ్ 38లక్షలు కట్టాలని నోటీసు ఇచ్చారు. కట్టాము అని చెబుతున్నా మరి వెబ్‌సైట్ చూపట్లేదు ఎందుకు అని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 25లోపు డబ్బులు చెల్లించాలని కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లకు తెలియచేశానని, మధు కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందచేస్తానని ఈసందర్భంగా పూర్తి హామీ ఇచ్చారు.

## హరిత ప్రాంగణంగా రూపుదిద్దుకుంటున్న హనుమకొండ

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**


ప్రభాతవార్త(ప్రతినిధి- హన్మకొండ:

వివిధ రకాల మొక్కలతో హరిత ప్రాంగణంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ రూపుదిద్దుకుంటుందని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ వివిధ రకాల పూల మొక్కలతో పాటు, ఆకర్షణీయమైన మొక్కలను ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నాటారు. ఈ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రాంగణంలో మొక్కను నాటి నీళ్లు పోశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ పదివేల మొక్క లను నాటి హరిత ప్రాంగణంగా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా వివిధ రకాల మొక్కలను నాలడం జరిగిందన్నారు. కలెక్టరేట్ ఆవరణం మొత్తం పచ్చదనంతో ప్రశాంత



వాతావరణం ఉట్టపడే విధంగా వేలాది మొక్కలను నాటినట్లు తెలిపారు. కలెక్టరేట్‌లోని నాటిన మొక్కల సంరక్షణకు ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాల న్నారు. మొక్కలు ఎప్పుడు పచ్చ దనంతో కళకళలాడే విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, మహేం దర్‌జీ, ట్రైని కలెక్టర్ శ్రద్ధశుక్లా, డీఆర్‌డవో వై.వి.గణేషన, డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్, ఉద్యానశాఖ అధికారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# బాలకార్మికులను గుర్తించి బడిలో చేర్పిస్తున్న అధికారులు

## -మండలంలో పర్యటిస్తున్న ప్రత్యేక బృందాలు

రఘునాథపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :

బాలకారినమక వ్యవస్థను సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వం 2014లో ఆపరేషన్ ముస్కాన్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పోలీసుశాఖ ఈనెల 1నుంచి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ పేరుతో కార్యక్రమం నిర్వహిస్తుంది. అందులో భాగంగా మండలాల వారిగా ప్రత్యేక టీమ్‌ను నియమించింది. ఈనెల 1వ తేదీ నుంచే బాలకార్మికులను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

**-విస్తృతంగా తనిఖీలు..:**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి డివిజన్‌లో పోలీసుశాఖ నుంచి ఎస్ఐతోపాటు మరో ఆరుగురు సిబ్బందితో కూడిన బృందాలను నియమించారు. ఈ బృందాలు అన్ని మండలాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇటుకబట్టీలు, దుకాణాలు, హోటళ్లు, బట్టలదుకాణాలు, మెకానిక్ షాపులు, షోరూమ్‌లలో పనిచేస్తున్న పిల్లలే కాకుండా చెత్తసేకరించి అమ్ముకునే పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అంతేగాకుండా బాల్య వివాహాలపై కూడా ప్రత్యేక దృష్టిపెట్టి నిర్మూలనకోసం కృషి చేస్తున్నారు.

**-సత్ఫలితాలిస్తున్న కార్యక్రమం..:**

బాలకార్మికులను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేరవేయడం, పాఠశాలల్లో చేర్పించడం ఆపరేషన్ స్మైల్ ప్రధాన లక్ష్యం అని బాలల పరిరక్షణ అధికారి స్వప్న రాణి తెలిపారు. పోలీసు ఇతర శాఖల సమన్వయంతో ఏటా జనవరి 1నుంచి 31మరల జూలై 1నుంచి 31వరకు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో ఈ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఈనెల 1న జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. ఆపరేషన్ స్మైల్ టీమ్, పోలీస్, అసిస్టెంట్ లేబర్ శాఖ, ఐసీపీఎస్ శాఖల అధికారుల సమన్వయంతో ఆరుగురు సభ్యులతో మూడు టీమ్‌లను ఏర్పాటు చేశారు. నెలాఖరు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వప్నరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరికృష్ణ, దేవరాజ్, రాజ్‌కుమార్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.




# టీడీఎస్‌పై అవగాహన సదస్సు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లాలోని డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులకు ఆదాయ పన్నుశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ఇ-టీడీఎస్ ఫైలింగ్, టాక్స్ చెల్లింపులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆదాయపన్ను చెల్లింపుల విషయంలో అధికారులు కేంద్ర ప్రభుత్వ నియమనిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇన్కమ్‌టాక్స్ జాయింట్ కమిషనర్ టి.మహేంద్ర అన్నారు. ఈ మేరకు అధికారులకు ఆదాయపన్నుల చెల్లింపు, త్రైమాసిక, వార్షిక రిటర్న్ దాఖలుపై కేంద్ర ప్రభుత్వ ఆదాయపన్నుశాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి మాధవి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అధికారులు పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. టీడీఎస్ క్వార్టర్లీ స్టేట్మెంట్స్ సమయానికి ఫైల్‌చేయాలని సూచించారు. లేదంటే రూ.200 ఫెనాల్టీ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఓ పి.నరసింహారెడ్డి, ఏటీవో రాజేంద్రకుమార్, ఇన్కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్ గీత, ఎస్టీవో కె.శ్రీనివాస్, వీరేందర్, జిల్లాలోని అన్నిశాఖల డీడీవోలతోపాటు ట్రెజరీ, ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

# 21న 5ఇ టెక్నాలజీ అండ్ స్కిల్ సెంటర్ ప్రారంభం

జనగామ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలో 5ఇ టెక్నాలజీ అండ్ స్కిల్ సెంటర్‌ను ఈనెల 21న (ఆదివారం) ప్రారంభించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు నర్సింహరాజు కేశిపెద్ది శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ యుటిలైజేషన్ అనేది దేశం ఎదుర్కొంటున్న సమస్యలలో అన్నింటికన్నా తీవ్రమైనదని, మన విద్యార్థులు, యువకులు వర్కింగ్ ప్రొఫెషనల్స్‌లో ఉన్న ప్రతిభాపాటవాలు పూర్తిస్థాయిలో వినియోగపడటం లేదనే తీవ్ర సమస్యకు పరిష్కారంగా 5ఇ స్థాపించబడిందన్నారు. ప్రపంచస్థాయిలో ఉన్న ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్ అవకాశాలపై అవగాహన లేకపోవడం, సరైనసమయంలో గైడెన్స్ అందకపోవడం డిగ్రీ, ఇంజనీర్ ఫైనల్ ఇయర్ వరకు ప్రొఫైలింగ్ స్టార్ట్ చేయకపోవడం అనేవి ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయన్నారు. మన జనగామ ప్రాంత విద్యార్థులు, యువకులకు ఈ ఛాలెంజెస్‌ను తగ్గించడానికి సాఫ్ట్వేర్ అండ్ లీడర్‌షిప్ రంగంలో 28ఏండ్ల అనుభవం కలిగిన ఖిలాషాపురం గ్రామానికిచెందిన తాను జనగామలో టెక్నాలజీ అండ్ స్కిల్‌సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. సెంటర్‌సేవలను వినియోగించుకొని మీరు, మీ పిల్లలు మరింత నైపుణ్యతను సాధించి గ్లోబల్ ఛాంపియన్స్‌గా ఎదగాలని కోరారు.

# మృతురాలు కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

పాలకుర్తి, జనవరి 19 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం శాంతాపురం తండాలో ఇటీవల మరణించిన గుగులోతు దులమ్మ కుటుంబాన్ని శుక్రవారం చుక్కా రామయ్య ఫౌండేషన్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య సందర్శించారు. ఈసందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు రూ.3వేలు ఆర్థికసాయంతోపాటు 50కేజీల బియ్యం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అనుముల మహేందర్, లింగంపల్లి నర్సయ్య, బెల్లి దేవేందర్, కొండపర్తి విష్ణు, లోనె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆర్‌పీఎఫ్ కవాతు

పాలకుర్తి, జనవరి 19 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తా నుంచి ప్రధాన రహదారులపై రాపిడ్ యాక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్) పోలీసులు శుక్రవారం కవాతు నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని మండలకేంద్రంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించినట్లు స్థానిక సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు. ఈసందర్భంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆఫీసర్లకు సీఐ విశ్వేశ్వర్ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీకాంత్, శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్‌షాపును తనిఖీచేసిన ఆర్డీవో

జనగామరూరల్, జనవరి 19 ప్రభాతవార్త :

జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలోని ఒరేషన్ షాపును జనగామ ఆర్డీవో మురళీకృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా షాపులోని రికార్డుల ప్రకారం బియ్యం నిల్వలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు బియ్యం సరఫరాను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత రేషన్‌షాపు డీలర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పోచమ్మ మైదాన్, జనవరి 19, ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోకవర్గంలోని దేశాయిపేటకు చెందిన బసవబోయిన సమ్మయ్య ఇటీవల మరణించగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఊర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన నాగేంద్ర ఎలక్ట్రికల్స్ యాజమాని అమంచ శ్యామ్ శుక్రవారం మరణించి ఎంజిఎం మార్చురి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడవద్దని వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించిచారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌ఫ్లాగ్ మూడవ మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ

పాలకుర్తి, జనవరి 19 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఎంఎల్‌పిఐ రెడ్‌ఫ్లాగ్ 3వ మహాసభలు ఫిబ్రవరి 10, 11తేదీల్లో శని, ఆదివారాలలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఆ పార్టీ రాష్ట్ర నేత దొంతి రాజేష్‌కన్నా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పాలకుర్తిలో ఐలమ్మ విగ్రహం వద్ద మహాసభ కరపత్రాలను రాష్ట్ర నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతి రాజేష్ మాట్లాడుతూ మహాసభలకు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎంఎస్.జయకుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు పీసీ ఉన్ని చెక్కన్, థామస్ డ్రెడ్డీ, బసవలింగప్ప, మరీద్ ప్రసాద్ బాబు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సుదమల్ల భాస్కర్, మాన్యపు భుజేందర్, ఎండి.ఖాసీం, తూర్పాటి సారయ్య, తూర్పాటి వెంకటేశ్ పాల్గొన్నారు.

# వేమన జయంతి ఉత్సవాలు

బచ్చన్నపేట, జనవరి 19 ప్రభాతవార్త :

సామాజిక చైతన్య దీప్తి, ప్రజాకవి వేమన జయంతి సందర్భంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల బచ్చన్నపేట మండలం జనగామ జిల్లాలో వేమన ఫౌండేషన్, అనంతపురం వారి ఆధ్వర్యంలో అప్పిరెడ్డి హరినాథరెడ్డి ఆధ్వర్యంలో వేమన పద్యపఠన పోటీలలో పాల్గొని బహుమతి పొందిన విద్యార్థులకు పతకాలు, ప్రశంసాపత్రాలు, పుస్తకాలు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కృష్ణవేణి, తెలుగు ఉపాధ్యాయులు స్వర్గం నర్సింహులు, మీసాల సుధాకర్, పర్వీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులలో తెలుగుభాషపట్ల అభిరుచిని కలిగించడం, నైతికవిలువలు పెంపొందించడం, వేమన పద్యాలలోని గొప్పదనాన్ని తెలియచేయడంకోసం వేమన పద్య పఠన పోటీలు నిర్వహించేందుకు అవకాశం ఇచ్చి తమ విద్యార్థులకోసం పతకాలు, ప్రశంసాపత్రాలు, పుస్తకాలు పంపించిన వేమన ఫౌండేషన్, అనంతపురం వారికి ధన్యవాదాలు తెలియచేశారు.






# మా సంకల్పం వికసిత భారతం



నల్లబెల్లి, జనవరి 19, ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అనేక రకాల బీమాలు యువతకు ప్రోత్సహకాలు అందించమే మా సంకల్పం వికసిత భారతం అని స్థానిక ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ టి.జనార్దన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు హాజరై కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ జనార్ధన్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా పోస్ట్ ఆఫీసుల ద్వారా అందించే కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రధానమంత్రి జనగాని యోజనం పీఎం సురక్ష బీమా యోజన పీఎం జీవనజ్యోతి బీమా యోజన. అటల్‌పెన్షన్ యోజన, పీఎం స్వామిజియోజన తో పాటు బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలపై ప్రొజెక్టర్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంకల్ప యాత్రలో ప్రజలందరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. పోస్ట్ ఆఫీస్ ద్వారా సుకన్య సమృద్ధి యోజన ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా వంటగ్యాస్ కలెక్షన్ పీఎం ముద్ర యోజన ప్రతి కుటుంబం పౌష్టికాహారంతో జీవించడమే సంపూర్ణ ఆరోగ్య భారతానికి దూరమవుతుందని స్థానిక సబ్‌పోస్ట్ ఆఫీస్ అధికారి జె.కుమారస్వామి పేర్కొన్నారు. వ్యవసాయ రంగం ద్వారా పిఎం కిసాన్ సమృద్ధి యోజనపథకాలతో పాటు ఆహార భద్రతకు భరోసా కల్పించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని దీనికి అనుగుణంగా పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకమని వ్యవసాయ శాఖ అధికారి పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ పీఎం జనారోగ్య యోజన. పీఎం భారతీయ జనుపాధి పరియోజన కార్యక్రమం ద్వారా నాణ్యమైన ఔషదాలను అతి తక్కువ ధరలకు ప్రజలకు అందించేందుకు ప్రతి గ్రామ మండల కేంద్రాల్లో ఆరోగ్య సెంటర్ల పటిష్ఠత కార్యక్రమం చేపట్టడం జరిగిందని స్థానిక వైద్యాధికారి పిబి ఆచార్య పేర్కొన్నారు. వీటితో పాటు వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలపై రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రలకు తెలియజేయడంతో పాటు అవగాహన కల్పించి భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి జన్ను జయరావు, పంచాయతీ కార్యదర్శి దర్శేందర్, వెలుగు ఏపీఎం సునిత, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీ ఆశా వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

నల్లబెల్లి, జనవరి 19, ప్రభాతవార్త
ఇటీవల ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చి హామీలను విస్మరించిందని ఇచ్చిన హామీల అమలుకై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధం కావాలని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దామ సాంబయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమారస్వామి, రమేష్‌లు, మాట్లాడుతూ ప్రజావ్యతిరేక మనువాద పాలకులకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలను సిద్ధం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని ఎప్పటికప్పుడు హామీల అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు సూచించారు. దేశంలోని బిజెపి మోడి ప్రభుత్వం మనువాద భావజాలాన్ని పెంపొందిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుండటం బాధాకరమని వారు దుయ్యబట్టారు. పోరాడే వ్యక్తులను, శక్తులను, నియంతృత్వ దోరణితో తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర నిర్మాణం అని ప్రజలలో తప్పుదోవ పట్టిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని మతోన్మాధులను గద్దెదించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను



త్వరితగతిన నెరవేర్చకపోయినట్లయితే ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, కన్నం వెంకన్న, జిల్లా డివిజన్, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను వెంటనే చెల్లించాలి



నల్లబెల్లి, జనవరి 19, ప్రభాతవార్త
గత ఆరు నెలలుగా గీతాకార్మికులు గాయపడి మృతిచెందిన బాధితుల కుటుంబాలకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్, ప్రచార కార్యదర్శి ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రాజ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్‌కు నూతన చైర్మన్ కమిటీని నియమించడంతో పాటు కార్పొరేషన్‌కు 500 కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని వారు కోరారు. గీత కార్మికుల సంక్షేమం కోసం గతంలో ప్రకటించిన విధంగా అధునాతన సేఫ్టీమోకులను అందించి వృత్తిలో భాగంగా మృతిచెందిన మృతుని కుటుంబానికి పదిలక్షల రూపాయల ఎక్స్‌గేషియా ప్రభుత్వం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై గీత కార్మికుల నిరసనతో ఉద్యమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్యగౌడ్, తడుక అశోక్‌గౌడ్, నల్ల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చిక రవీందర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పని రవీందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఏరుకొండ సదానందంగౌడ్, ఆనందం గౌడ్, రమేష్‌గౌడ్, రాములు గైడ్, చక్రపాణి గౌడ్, రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త
భారత రాష్ట్ర సమితి అమీనాబాద్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నార్లపురం ఐలయ్య, పిఎసిఎస్ సొసైటి మాజీ సీఈవో ఎల్లయ్య తల్లి మృతిచెంద దంతో చెన్నారావుపేట రైతు సమన్వయ సమితి కన్వీనర్ బుర్రి తిరుపతి, బీఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు బాలినె వెంకన్న శుక్రవారం పరామర్శించారు. వీరితో పాటు అమీనాబాద్ ఎంపిటిసి కదారి సునిత సాయిలు, సొసైటి చైర్మన్ మురారి రవి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జన్ను నరేష్, సొసైటి డైరెక్టర్ ఐలయ్య, సీనియర్ నాయకులు గుండెబోయిన



భిక్షపతి, బుర్రి యాదగిరి, ఎర్ర రాజకుమార్, శీలం సాంబయ్యలు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రగాఢ సంతాపం తెలిపారు.

# ఆర్థిక చేయూతని అందించడమే సహకార బ్యాంకు లక్ష్యం



నల్లబెల్లి, జనవరి 19, ప్రభాతవార్త
రైతులకు, మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు అందించి ఆర్థిక చేయూతను అందించడమే జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లక్ష్యమని సంబంధిత శాఖ నోడల్ అధికారి పి.స్రవంతి పేర్కొన్నారు. ఇటీవల నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రారంభించబడిన డిసిసిబి బ్యాంక్‌ను శుక్రవారం నోడల్ అధికారి సందర్శించడంతో పాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం బ్యాంకు మేనేజర్ కత్తుల సురేందర్ అధ్యక్షతన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాలు సకాలంలో రుణాలు తీసుకోవడంతో పాటు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలను సద్వినియోగం పర్చుకోవాలని ఆమె కోరారు. నూతనంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌లో ఎక్కువ మంది ఖాతాతారులు తమ ఖాతాలను తెలుసుకోవాలని ఆమె మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వెంకటరమణ, క్యాషియర్ కే.శృతి, బోల్లోనిపెల్ల విపోప పాలుదాసరి రమేష్, సింధు, మహిళా పొదుపు సంఘం మహిళలు బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త
ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గాంధీనగర్ రామాలయం గుడిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాకులు గొల్ల కురుమ యూత్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజుయాదవ్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశంలో గర్వించదగ్గ రాజు అని, శివాజీ మహారాజ్ వారసత్వం ద్వారా రాజు కాలేదని పోరాటం ద్వారా రాజ్యాలను స్థాపించాడని అన్నారు. రామాలయం టెంపుల్ అర్చకులు శ్రీమాన్ శ్రీకాందూరి నాగరాజ్ మాట్లాడుతూ తెలుగు సంవత్సరం, 1674 సంవత్సరం, హిందూ నెల జేష్ఠ వృద్ధ త్రయోదశి నాడు ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వారోత్సవం జరిగిన సందర్భంగా ఇందు సామ్రాజదివాస్ జరుపుకుంటారన్నారు. అలాగే రాజుయాదవ్ మాట్లాడుతూ షాహాజీ పూణేలో తన జాగీర్ వ్యవహారాలను అప్పగించి యువకుడైన శివాజీ రాజనీతి వ్యవహారాలను అప్పగించి యువకుడైన శివాజీకి రాజనీతి వ్యవహరాలు నేర్చడానికి కొందరు ముఖ్య అనుచరులతో కలిసి ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి తాను బెంగుళూరు జాగీర్‌కు వెళ్లాడు. శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమిపైన ప్రజల పైన ప్రేమ కలిగేటట్లు విద్యాబుద్ధులు నేర్పించి. చిన్నప్పటి నుండి భారత రామాయణ బలి చక్రవర్తి గాథలు చెప్పి వీరలక్షణాలు మెలికింపజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నియోజకవర్గ నాయకులు కోడి అశోక్‌యాదవ్, బీసీ కులాల ఐక్యవేదిక సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ పైండ్ల గగన్, గట్టు సాయి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు

మొగుళ్ళపల్లి,జనవరి19,(ప్రభాతవార్త) : ప్రైవేటు వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని చిట్యాల సిఐ వేణు చందర్ వాహనదారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. వాహనదారులు విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. రాంగ్ రూటులో ప్రయాణిస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం అధికంగా ఉటుందని, రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు విచిన్నమవుతాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే క్షేమంగా ఉంటారన్నారు. వాహనాలపై ప్రయాణం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ తనిఖీల్లో ఎస్.ఐ మాదవ్ గౌడ్, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## నవోదయలో 6వ తరగతి ప్రవేశానికి పరీక్ష

### - డీఈవో రాంకుమార్ వెల్లడి

భూపాలపల్లి రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త): జవహర్ నవోదయ 6వ తరగతిలో ప్రవేశం పొందుటకు శనివారం పరీక్ష నిర్వహిస్తున్నట్లు డీఈవో రాంకుమార్ వెల్లడించారు. ఇందు కోసం భూపాలపల్లి, కాటారంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే 9885462305 అనే నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత అందజేత

భూపాలపల్లి రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త):



సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన మచ్చ రమేష్ కుటుంబానికి ఆదర్శ పద్మశాలి సంఘం నాయకులు అండగా నిలిచారు. శుక్రవారం సుభాష్‌కాలనీలోని ఆదర్శ పద్మశాలి సంఘం నాయకులు రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం సంఘం తరుపున కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గోరంటల విక్రమ్ సేన, వీకటి తిరుపతి, పాశికంటి శ్రీనివాస్, బడుగు శివ తదితరులు పాల్గొన్నారు.

## డీఏవోపై చేయి చేసుకున్న ఏడీఏ

### - కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విజయభాస్కర్

భూపాలపల్లి రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త): భూపాలపల్లి జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్‌పై.. ఇదే శాఖలో పని చేస్తున్న ఏడీఏ శ్రీధర్ చేయి చేసుకున్న ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏడీఏ శ్రీధర్ ఏలాంటి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరు అవుతున్నాడన్నారు. ఈ విషయమై తనని అడుగగా.. తన ఇష్టం వచ్చినట్లు చేస్తానని దుర్భాషలాడుతూ.. చేయి చేసుకున్నాడని వెల్లడించారు. ఈ విషయమై కలెక్టర్, పోలీస్‌స్టేషన్ అతనిపై ఫిర్యాదు చేసినట్లు వివరించారు. కాగా, మరోవైపు తాను చేయి చేసుకోలేదని ఏడీఏ శ్రీధర్ వివరణ ఇచ్చారు.

## ఈ నెల 21వ తేదీన సాకేతపురిలో శ్రీరామ శోభాయాత్ర

సారపాక, (ప్రభాతవార్త) : బూర్గంపహాడ్ మండలంలోని సాకేతపురం (సారపాక)లో ఈ నెల 21వ తేదీన సాయంత్రం 4 గంటలకు శ్రీరామశోభయాత్ర నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం సాకేతపురం ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద విహెచ్‌పీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు గత 15 రోజులుగా జరిగిన శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం వారి ఆధ్వర్యంలో గడపగడపకు అక్షింతలు పంపిణీ కార్యక్రమం ఏ విధంగా జరిగిందనే అంశంపై చర్చించున్నారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి సురేష్‌కుమార్, ఎం.వీ.సుబ్రహ్మణం, పీ.నాగభూషణశాస్త్రి, సాయికుమార్‌శర్మ, గోవర్ధన్, రాజశేఖర్, పిచ్చయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి విద్యార్థులకు తానా ప్రశంసా పత్రాలు

### విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో త్రిమూర్తుల పాత్ర

### ప్రదానం-కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాల్

నడికూడ,(ప్రభాతవార్త): నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వందే విశ్వమాతరం కార్యక్ర మంలో భాగంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించిన అమ్మ, నాన్న, గురువు శతక పద్యార్చన పోటీలలో ప్రశంస పత్రాలు పొందిన విద్యార్థుల అభినందన కార్య క్రమంలో స్కూల్ కాంప్లెక్స్ రాయపర్తి ప్రధానో పాధ్యా యులు నూతి వేణుగోపాల్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థుల పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి దైవ స్వరూపులు, త్రిమూర్తులైన అమ్మ నాన్న గురువులు పాత్ర నిర్వచనీయమైనదని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే తల్లిదండ్రులకు నమస్క రించడం, గురువుల పట్ల సంస్కా రము కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి విద్యార్థులను అభి నందించారు. ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 18 తేదీనా పది లక్షల మంది విద్యా ర్థులతో సామూహికంగా అమ్మా నాన్న గురువు శతక పద్యార్చన పోటీలు నిర్వ హించిన తానా అద్యక్షులు శృంగ వరపు నిరంజన్, వందే విశ్వ మాతరం చైర్మన్ తాళ్లూరి జయశేఖర్, ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమల్ల శ్రీనివాస్, గ్రూప్ సభ్యులకు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యయులు అచ్చ సుదర్శన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలం పల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడి టీచర్లు లక్ష్మి, సంధ్య, విద్యా వాలంటీర్లు బాబురావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

గార్ల, జనవరి19 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని గ్రంథాలయంలో టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటి ఆద్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని సంఘం నాయకులతో కలిసి ఆయన చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారంలో ముందుండి కృషి చేస్తు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం విద్యరంగంపై చేస్తున్న కృషికి సహకరిస్తు ప్రభుత్వ విద్య బలోపేతానికి తమవంతు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల కాంగ్రేస్ అద్యక్షులు ధనియాకుల రామారావు, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.భద్రునాయక్, మండల అద్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్, నాయకులు వై.ఎల్లయ్య, టి.తులసిదాసు, షరీఫ్, జి.వెంకట్‌రాం, అబ్దుల్‌ఖదీర్, విజయ, పార్వతి, బాయమ్మ, సుశీల, తదితరులున్నారు.



## చిన్నారి వైద్యఖర్చులకు ఆర్థిక సాయం

మణుగూరు, (ప్రభాతవార్త, జనవరి 19 : మణుగూరు పట్టణంలోని ఆదర్శనగర్‌కు చెందిన తగరంపూడి వెంకటరమణ కుమారుడు అవనిస్తేజ్ అనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండడంతో చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం నాసిరెడ్డి వినయకుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రస్టు నిర్వాహకులు, శ్రీభార్గవ ఆటోమొబైల్స్ హీరో షోరూం యజమాని నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, సుంకిరెడ్డి వీరారెడ్డి, షోరూం సిబ్బంది గుడ్ల రమేష్, మీసాల కోటేశ్వరి, సిరిమల్లె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరు, (ప్రభాతవార్త, జనవరి 19 : మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని అద్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్డి భవన్ నిర్మాణానికి రూపకల్పన చేయడం జరిగిందని, త్వరలోనే విధివిధానాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆలేటి అశోక్‌రెడ్డి, ట్రెజరర్ గాయం అవినాష్‌రెడ్డి, సామ శ్రీనివాసరెడ్డి, సిరపు గణేష్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, మైత్రి వెంకటరెడ్డి, శ్యామల అశోక్‌రెడ్డి, మేరెడ్డి సురేందర్, బంకు శ్రీనివాసరెడ్డి, మౌనిక వెంకటరెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవిభజన హామీల అమలుకై టీజేఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రసదస్సు

అశ్వాపురం,జనవరి19,(ప్రభాతవార్త): రాష్ట్ర విభజన హామీల అమలులో కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని ఎండగడుతూ ఈ నెల 21న హైదరాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో టీజేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రసదస్సు ను జయప్రదం చేయాలని టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రసదస్సు పోస్టర్‌ను శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్‌రెడ్డి కార్యదర్శి పిప్పళ్ళ శ్రీనివాస్‌తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం వలన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కృష్ణా జలాల్లో వాటా తేల్చలేదని ఉద్యోగుల విభజన జరగలేదని వాటిపై పోరాడేందుకు టీజేఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రసదస్సుకు మేధావులు విద్యావంతులు నిరుద్యోగులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.



# బిజెపి మతతత్వ విధానాలు వ్యతిరేకించాలి

### -సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



మహబూబాబాద్ నెహ్రూ సెంటర్,జనవరి19,ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్, మతతత్వ విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆకుల రాజు, ముండా రాజన్న అధ్యక్షతన జరిగిన కార్మిక, కర్షక ఐక్యత సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 10సంవత్సరాలుగా కార్మికులు, రైతులు, శ్రామికులు, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కార్పోరేటర్‌లకు దాసోహం చేస్తుందని ఆయన విమర్శించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడంతో అనేకమంది ఉద్యోగాలు కోల్పోవల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. అదేవిధంగా ధరల పెరుగుదలతో ప్రజలపై పెనుభారం పడిందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామి పథకాన్ని రద్దు చేయడం కోసం కుట్రలు పన్నుతోందని తెలిపారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక,కర్షకులు ఐక్యమై ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి, జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, వ్యవసాయకార్మిక సంఘంజిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య,నల్లపుసుధాకర్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టిసారించాలి

### -పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలి

### -మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



మహబూబాబాద్,జనవరి19,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో పారిశుద్ధ్యపనులపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కమిషనర్ ప్రసన్నరాణితో కలసి ఆర్‌ఓబి బ్రిడ్జిపై పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందితో ఆర్‌ఓబి బ్రిడ్జిపై పనులను చేపట్టడం జరిగిందన్నారు. నెలలో రెండుసార్లు బ్రిడ్జిపై పరిశుభ్రత పనులు చేపట్టాలన్నారు. నిత్యం పర్యవేక్షిస్తూ రోడ్లపై చెత్తలేకుండా చూసుకోవాలని మున్సిపల్ కార్మికులకు సూచించారు. పట్టణ ప్రజలకు శుభ్రత విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డులో పర్యటించి పారిశ్యు పనులను తనిఖి చేశారు. సైడ్ డ్రైనేజిలో కూరుకపోయిన మట్టి, చెత్తను తొలగించి శుభ్రపరుచాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై అధికంగా దుబ్బదూళి ఉండడంతో ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారనే తపనతో ఎప్పిటికప్పుడు దగ్గర ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్‌లు శ్రీహరి, రాజేష్, జవాన్లు శ్రీను, చిరంజీవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాభవన్‌లో సేవాలాల్ వెంకన్న జన్మదిన వేడుకలు



మహబూబాబాద్,జనవరి19,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా సబ్‌రిజిస్టర్ కార్యాలయ సమీపంలో ఉన్న ఆశాభవన్ (అనాధాశ్రమం)లో శుక్రవారం సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న జన్మదిన వేడుకలను ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ భూక్య స్రవంతిమోహన్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పిల్లలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్ననాయక్ మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలను అనాధాశ్రమంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆశ్రమంలో ఉన్న పిల్లలకు తల్లిదండ్రులు లేని లోటు తెలియకుండా ఉండడం కోసమే పుట్టినరోజు వేడుకలను ఆశ్రమంలో పిల్లల మధ్య జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ వేడుకలు నిర్వహించిన స్రవంతిమోహన్‌నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్రవంతిమోహన్‌నాయక్ మాట్లాడుతూ వెంకన్న మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, వారు ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతున్ని, సేవాలాల్ గురూజిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు నందులాల్‌నాయక్, జాతీయ కోర్‌కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్‌నాయక్, ఆశాభవన్ నిర్వహకులు, పిల్లలు పాల్గొన్నారు.

# కాంగ్రేస్‌లో చేరిన ఎంపిటిసిలు



గార్ల, జనవరి19 ప్రభాతవార్త:

మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సమక్షంలో మండలంలోని బిఆర్ఎస్ పార్టికి చెందిన ఇద్దరు ఎంపిటిసిలు బిఆర్ఎస్ పార్టి నుండి కాంగ్రేస్ పార్టిలోకి చేరారు. శుక్రవారం ప్రముఖ మండల విలేకరి కూతురు వివాహ కార్యక్రమం, టిఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరంకనకయ్య జడ్పిటిసి, సొసైటి చైర్మన్, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో పెద్దకిష్టాపురం ఎంపిటిసి ఆలోత్ పరేంగన్, పుల్లూరు ఎంపిటిసి బాణోత్ మంజుల కిషన్,లు బిఆర్ఎస్ పార్టికి చెందిన నాయకులు మాళోత్ సురేష్ నాయక్, కూడ సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు ఆద్వర్యంలో ఎమ్మెల్యే కోరంకనకయ్య సమక్షంలో కాంగ్రేస్ పార్టిలోకి చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రేస్ కండువాలను కప్పి పార్టిలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఆరుగ్యారంటి పథకాలలో మొదట్లోనే రెండు పథకాలను అమలు చేయడం జరిగిందని, ప్రతిగ్రామపంచాయితీలో గ్రామసభలను నిర్వహించి ప్రజాపాలనలో అభయహస్తం పథకాలకు అర్హుల నుండి ధరఖాస్తుల స్వీకరించడం జరిగిందన్నారు. దశలవారిగా ఇచ్చిన మిగితా హామీలను అమలు చేసి ఇచ్చిన మాటను కాంగ్రేస్ పార్టి నిలబెట్టుకుంటుందన్నారు. కాంగ్రేస్ ప్రజాప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టి అని బిఆర్ఎస్ పార్టిలాగా కమీషన్‌ల కోసం పనిచేసే ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తే సంక్షేమ పథకాలను అర్హులందరికి అందేలా నాయకులు, అధికారులు సమగ్రంగా కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు భట్టు నాగరాజు, జిల్లా నాయకులు రావూరి వెంకట్రామయ్య, గుండా వెంకటరెడ్డి, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, మండల నాయకులు హాతిరాం, బాణోత్ రవి, చాంద్‌మల్, బాపనపల్లి సుందర్, తదితరులన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## అయోధ్య వేడుకలు విజయవంతం కావాలని శ్రీరామదీక్ష



మహబూబాబాద్ నెహ్రూ సెంటర్,జనవరి19,ప్రభాతవార్త

గత 500సంవత్సరాల ఏళ్ల అనంతరం కోట్లాదిమంది హిందువుల కల ఫలించనున్న వేళ ఈ నెల 22న అయోధ్యలో అయోధ్యరాముని ప్రతిష్టాపన వేడుకలు విజయవంతం కావాలని డిహెచ్‌పి కార్యనిర్వహక్ గొర్రె చిట్టిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం డిహెచ్‌పి ఆద్వర్యంలో శ్రీరామ ఉపవాస దీక్ష చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం శ్రీరామ ముద్రణ జెండాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షం రోజులుగా శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అభియాన్ పిలుపు మేరకు గ్రామగ్రామాన పూజిత అక్షింతలు అందజేసి ప్రజల్లో భక్తిభావం పెంపొందించేందుకు ఆద్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ సంస్థ దైవం అందరికి సమానమేనంటూ నమ్ముతూ ఆద్యాత్మిక సమానత్వం అణగారిన వర్గాల్లో మానవీయ విలువల పరిరక్షణ భక్తిబావం వెల్లివిరిసేలా కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళితహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలు ఇరుకుట్ల లక్ష్మి, ఉపాధ్యక్షురాలు నెమ్మది భారతక్క, బానోత్ శంకర్‌మేస్త్రి, సిరిపురం వీరన్న, మందుల మహేందర్, గొర్రె రవి, అలువాల రాజయ్య, సాయిలమ్మ, రమ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తే సహించేది లేదు

మరిపెడ,జనవరి19,ప్రభాతవార్త



వ్యాపారులు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని మరిపెడ ఎస్సై తహెర్‌బాబా వ్యాపారులను హెచ్చరించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ వ్యాపారులు అక్రమ వ్యాపారాలైన నల్లబెల్లం, గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎఫ్ బియ్యం లాంటి వ్యాపారాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వ్యాపారస్థులు చట్టానికి లోబడి తమ వ్యాపారాలను కొనసాగించుకోవాలన్నారు. చట్టాలు ఎవరికి చుట్టాలు కాదని ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సంబందిత వాహన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలన్నారు. ట్రాక్టర్ యజమానులు ట్రాక్టరన వెనుకభాగాని రెడియం స్టిక్కర్‌లు వేయించుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే ఇచ్చిన యజమానిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై ఎండి మౌలానా తదితరులు ఉన్నారు.

## నేడే నవోదయ ప్రవేశ పరీక్ష

మహబూబాబాద్‌రూరల్,జనవరి19,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నేడు నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పబ్బరాజు రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో జెడ్‌పిహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో, టిఎస్ మోడల్‌స్కూల్‌లో, మరిపెడ మండలకేంద్రంలో సెయింట్ అగస్టీన్ పాఠశాల, మోడల్ స్కూల్, గూడూరు జెడ్పిపిహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రోజు ఉదయం 11.30గంటల నుండి 1.30గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని సకాలంలో విద్యార్థులు హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాములును సంప్రదించాలని కోరారు.

# అద్దెంకిని కలిసిన మాలమహానాడు నాయకులు



*నెల్లికుదురు, జనవరి 20, ప్రభాతవార్త*
ఇటీవల కాంగ్రేస్ పార్టీ మాలమహానాడు జాతీయ అధ్యక్షులు అద్దెంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చినట్లే ఇచ్చి, ఎన్నిక చేయకపోవడానికి సంబందించిన కారణాలు తెలుసుకునేందుకు గాను జాతీయ మాలమహానాడు రాష్ట్రపోలీట్ చైర్మెన్ అశోద బాస్కర్‌తోపాటు పలువురు సంఘం ముఖ్యనాయకులు స్వయంగా శుక్రవారం హైద్రబాద్ లోటస్‌పాండులో స్వగృహంలో అద్దెంకి దయాకర్‌ను కలుసుకుని పలు విషయాలను చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్బంగా బాస్కర్ మాట్లాడుతూ....కాంగ్రేస్ పార్టీ తనకు మంచి గుర్తింపే ఇస్తుందని, మాలమహానాడు సహోదరులు ఏలాంటి అదైర్యపడొద్దని, రాబోవు రోజుల్లో కాంగ్రేస్ పార్టీ తనకు మంచి అవకాశం ఇస్తుందని, ముఖ్యమంత్రి తనకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని తమకు తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల జర్నలిస్టు యూనియన్ గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, జిల్లా అధికార ప్రతనిధి చిట్టిమల్ల మహేష్, తొర్రూరు డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, అద్దంకి దయాకర్ యువసేన నాయకులు గార ఉపేందర్, బాణాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## గాయపర్చిన కేసులో ఇద్దరిపై కేసునమోదు : ఎస్సై క్రాంతి కిరణ్

*నెల్లికుదురు,జనవరి 19, ప్రభాతవార్త*
మండలంలోని కీమా నాయక్ తండాలో ఓ వ్యక్తిని గాయపర్చిన కేసులో ఇద్దరిపై కేసునమోదు చేసినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని కీమానాయక్ తండాకు చెందిన జాటోతు శ్రీను, తమ్ముడు జాటోతు వినోదు కుమార్ వద్ద 23గుంటల భూమిని కొనుగోలు చేసుకుని, ఈ నెల 16న పెద్దమనష్యుల సమక్షంలో తమ్ముడు వినోదు కుమార్‌కు చెల్లించాల్సి న భూమికి సంబందించిన డబ్బులు అన్న దంపతులు శ్రీనుశారధలు డబ్బులు చెల్లించినారు. వారి తండ్రి జాటోతు మంగ్యా చేసిన అప్పు విషయంలో తమ్ముడు వినోదుకుమార్, తల్లి జాటోతు బిచ్యాని కలిసి శ్రీను భార్యను బూతులు తిడుతూ, కడుపులో తన్నుతుండగా శ్రీను నా భార్యను ఎందుకు ఇలా తిడుతూ, తన్నుతున్నారని మద్యలో పోయినందుకు శ్రీనుపై శ్రీను తండ్రి మంగ్యా, తమ్ముడు వినోదు కుమార్‌లు పక్కనే ఉన్న బండరాయితో తలపై కొట్టి గాయపర్చారని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## బాల కార్మీకులతో పనిచేపిస్తున్న యజమానిపై కేసునమోదు : ఎస్సై క్రాంతి కిరణ్

*నెల్లికుదురు,జనవరి 19, ప్రభాతవార*
మండలంలోని వావిలాల శివారు ఇటుకల తయారిలో బాల కార్మీకునితో పనిచేపిస్తున్న యజమానిపై కేసునమోదు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.....మండలంలోని వావిలాల బ్రిక్సు తయారి కంపెనిలో బాల కార్మీకురాలును గుర్తించినట్లు చింతగట్టు అసిస్టెంట్ లేబర్ అఫీసర్ గట్టుపల్లి వినోదు కుమార్ ఇచ్చిన ఫిర్యాదులో అఫరేషన్ స్మైల్‌లో బాగంగా తాము తొర్రూరు నుండి మహబాద్ వెళ్తున్న క్రమంలో వావిలాల సివి బ్రిక్సు తయారి కేంద్రంలో 15 సంవత్స రాల బాలకార్మీకురాలును గుర్తించి చేరదీసి విచారించగా తనపేరు కందుల నందినిగా, గత కొద్ది కాలంగా ఇక్కడే పనిచేస్తున్నట్లు తెలిపిందని, ఈ క్రమంలో బ్రిక్సు కంపెని యజమాని బైముతక వెంకటేశ్వర్లపై ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, బాల కార్మీకురాలును సంరక్షణ నిమిత్తం ఉన్నతాధికారులు ఆదేశానుసారం బాల రక్షకభవనంకు తరలించినట్లు తెలిపారు.

## ఉర్సు దర్గా పీఠాధిపతిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్సీ

*పోచమ్మ మైదాన్, జనవరి 19, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సు కరీమాబాద్‌లోని దర్గా పీఠాధిపతి నవీన్ బాబాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే మాషుకే రబ్బాని ఉర్సు సందల్ ఉత్స వాల గురించి ఉర్సు కరీంబాద్ దర్గా పీఠాధిపతి నవీద్ బాబా ఉబేద్ బాబాతో చర్చించి అనంతరం దర్గాలో ముస్లింలతో కలిసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.

## రహదారి విస్తరణలో పారదర్శకత చూపించాలి

### సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న

*పినపాక, జనవరి 19, ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో మండల పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు విస్తరణ పనుల్లో అధికారులు పారదర్శకత చూపించాలని సిపిఎం మండల కన్వినర్ నిమ్మల వెంకన్న అన్నారు. ఇ.బయ్యారం క్రాస్ రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఎంతోకాలంగా స్థానిక ప్రజలు, వాహనదారులు, ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ రహదారి విస్తరణ పనులు చేపట్టిన మండల పంచాయతీ అధికారిని ఆయన అభినందించారు. రోడ్డు విస్తరణ పనుల్లో అధికారులు పారదర్శకత ప్రదర్శించాలని తెలిపారు. అనంతరం ఎంపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ముందుకు వచ్చి ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఆక్రమిత విస్తరణ పనులు నిర్వహించే క్రమంలో ఎటువంటి పక్షపాతం ఉండదని అన్నారు. కార్యదర్శులు జైపాల్ రెడ్డి, ఆశోక్, కృష్ణమూర్తి, చంద్రకుమార్, ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి ప్రణాళికపై సన్నాహక సమావేశం

*పినపాక, జనవరి 19, ప్రభాతవార్త*
ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామసభల్లో స్థానిక సమస్యల గురించి చర్చించి గ్రామాభివృద్ధికై ప్రణాళికలను రూపొందించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలో గల వేదికలో ఎంపిపి గుమ్మడి గాంధీ అధ్యక్షతన ఎంపిడిఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామాల అభివృద్ధి ప్రణాళికల తయారీ నేపథ్యంలో సన్నాక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గుమ్మడి గాంధీ మాట్లాడుతూ ప్రణాళికల్లో భాగంగా మరుగుదొడ్లు, జాతీయ ఉపాధి హమీ పథకం పనుల డిమాండ్ అంచనా, పలు శాఖల జీవన ఉపాధి పథకాలు, స్థానిక ప్రజలకు కావాల్సి న మౌలిక సదుపాయాల జాబితా, పాఠశాల, అంగన్‌వాడీల్లో సమస్యలు పరిష్కరించే కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో గల శాఖలోని సమస్యలను గ్రామసభలో పూర్తిస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు చర్చించి గ్రామాభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామసభల్లో చర్చించాల్సి న విధి విధానాలను సమావేశంలో వివరించారు. గ్రామ పంచాయతీలో నిర్వహించే గ్రామసభల షెడ్యూల్‌ను తెలియజేశారు. మండల పంచాయతీ అధికారి కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రభుత్వ వైద్యశాఖ పనితీరును ప్రశంసించారు. గ్రామాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మొబైల్ హెల్త్ క్యాంపులకు గ్రామ పంచాయతీల సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన తెలిపారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మధు, జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వృతి, ఎంపిఓ వీరభద్ర స్వామి, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, ఆశాలు, అంగన్‌వాడీలు హాజరయ్యారు.

# తొర్రూరు వార్త

## వ్యవసాయంలో ఆదునిక పద్ధతులతో అధిక దిగుబడులు

### వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శోభన్‌బాబు

*నర్సింహులపేట, జనవరి 20, ప్రభాతవార్త*



వ్యవసాయ సాగులో రైతులు ఆదునిక పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శోభన్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని వంతడుపల గ్రామంలో వెదజల్లే పద్ధతిలో వరిసాగు చేసిన పంటపోలాలను సందర్శించి, సాగు పద్ధతిలో రైతులు సాగుచేస్తున్నప్పుడు కలుపు నివారణ చర్యలు, నూతన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహణ కల్పించారు. ఈ పద్ధతిలో రైతులకు కూలీల సమస్య ఉండదని, తక్కువ పెట్టుబడితో ఆర్థికంగా రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ, రైతులు వెంకన్న, నాగులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం అభివృద్ధికి రూ.1లక్ష 116 విరాళం

*నర్సింహులపేట, జనవరి 20, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వీరభద్రస్వామి దేవాలయం అభివృద్ధికి స్థానిక గ్రామపంచాయతీ హాజ్‌తండాకు చెందిన భూక్య దేవిలాల్, భూక్య హరిలాల్‌లు దేవాలయం అభివృద్ధికి రూ. 1లక్ష 116 విరాళం అందించడంతో స్థానిక సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు బిక్షం, రమేష్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టినరోజు వేడుకల్లో నాయకులు

*పెద్దవంగర,జనవరి19,ప్రభాతవార్త*
మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ యూత్ నాయకులు బొల్లు అరుణ్‌కుమార్–మమత దంపతుల ఏకైక కుమార్తె యోక్షిత పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని చిన్నారని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్, సీనియర్ నాయకులు బండారు వెంకన్న, మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు జాటోతు వెంకన్న, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు భాషబోయిన యాకయ్య, బొల్లు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# చెరువు శిఖంలో వ్యవసాయ బావులు

## ఆయకట్టు రైతుల ఆందోళన





గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త

చెరువు శిఖం భూముల ఆక్రమణ యధేత్సగా జరుగుతున్న పట్టించుకున్నవారు లేకుండా పోయారు. శిఖం భూమిలో సాగు మాట అటుంచితే ఏకంగా అక్రమంగా బావులు కూడా తీస్తు ఆయకట్టు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారు. మరో అడుగు ముందుకేసి రోడ్డుకు సమీపంలో ఉన్న భూమిని మొరంతో చదును చేసి ప్లాట్లు తీసే ప్రయత్నం కూడా చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గూడూరు మండల కేంద్రానికి సంబంధించి ఏకైక పెద్ద చెరువుగా ఉన్న కోడి చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురవు తున్నాయి. ఇటీవల రాత్రిరాత్రికి రాత్రే కొందరు చెరువు శిఖం భూమిలో పెద్దపెద్ద బావులు కూడా తీయించి ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో ఉన్న కోడి చెరువు పారకం కింద సుమారు 350 ఎకరాల్లో గూడూరు, బ్రాహ్మణపల్లి, ఏపూరు, మచ్చర్ల రైతులు వ్యవసాయసాగు చేస్తున్నారు. రెండు తూముల ద్వారా చెరువు నీటిని ఉపయోగిస్తూ వరి పండిస్తున్నారు. అంతేకాకుండా చాలా యేళ్లుగా మత్స్యకార్మికులకు చేపల చెరువుగా కూడా ఈ చెరువు ఉపాధినిస్తున్నది. ఈ చెరువు శిఖం కింద ఉన్న భూమి గూడూరు -మహబూబాబాద్ ప్రధాన రహదారి వైపు ఉంది. వాస్తవానికి చెరువు శిఖం భూములను సాగు చేయడం నిబంధనలకు విరుద్ధమన్న విషయం తెలిసిందే. కాగా గత కొంత కాలంగా కొంతమంది కోడి చెరువు శిఖం భూముల్లో వరి సాగు చేసుకుంటున్నారు. మానవీయకోణంలో ఈ విషయాన్ని ఇంతకాలంగా ఎవరుకూడా అంతగా పట్టించుకోని పరిస్థితిలో ఈ వ్యవహారం శృతి మించుతున్నదన్న ఆరోపణలు వస్తున్నాయి. రెవెన్యూ అధికారులు కొన్ని సందర్భాల్లో శిఖం భూముల ఆక్రమణకు పాల్పడుతున్న వారిని హెచ్చరించినప్పటికీ ఆ తర్వాత చర్యలు లేకపోవడంతో ఇప్పుడు ఏకంగా ఈ భూమిలో వ్యవసాయ బావులు కూడా తీస్తున్నారు. తాజాగా రాత్రివేళ యంత్రాల సాయంతో రెండు పెద్ద బావులు నిర్మించారని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ కార్యక్రమం కింద ఈ చెరువు అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ నిబంధనల ప్రకారం ఎఫ్‌టిఎల్ ఏర్పాటు చేయకపోవడంతో శిఖం భూములు నిర్లక్ష్యానికి గురవుతువస్తున్నాయి. ఇప్పటికైనా ఐబి, రెవెన్యూ అధికారులు స్పందించి శిఖం భూముల రక్షణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**బావులు తీసినవారిపై చర్యలు తీసుకోవాలి: ఆయకట్టు రైతుల ఫిర్యాదు**

కోడి చెరువు శిఖం భూముల్లో అక్రమంగా బావులు తీసిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ చెరువు ఆయకట్టు దారులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు రైతులు వినతిపత్రం అందజేసారు. జాతీయ రహదారి వెంబడి తహసిల్ కార్యాలయం సమీపంలో ఉన్న కోడిచెరువు శిఖం భూముల్లో కొద్ది రోజులుగా కొంతమంది అక్రమంగా బావులు తీసి ఆ మట్టితో చదును చేస్తున్నారని, వ్యవసాగు చేస్తున్నారని ఆరోపించారు. చెరవు చుట్టు శిఖం భూముల్లో కొంతమంది ప్లాట్లు చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తున్నారని అన్నారు. దీని వల్ల చెరువు విస్తీర్ణం తగ్గి రానురాను చిన్న కుంటలా తయారయ్యే పరిస్థితి ఉందని, ఫలితంగా ఆయకట్టు రైతులకు సరిగా సాగునీరందని ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. గతంలో సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఆక్రమణలను అరికట్టలేకపోయారన్నారు. ఇప్పటికైనా శిఖం భూమి ఆక్రమణలకు గురి కాకుండా వెంటనే చెరువు చుట్టు హద్దులు ఏర్పాటు చేసి ట్రెంచ్ కొట్టించాలని డిమాండ్ చేసారు. తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఆయకట్టు రైతులు జున్నూరు వెంకన్న, పానుగంటి నర్సయ్య, తోటకూరి సోమయ్య, బానోతు రాజన్న, నూకల ఉపేందర్, ఇండ్ల హరీష్ తదితరులు ఉన్నారు.

# పరుగుల వీరుడిగా పేరు తెచ్చుకుంటున్న ఆలోజి

**స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు దిశగా యత్నం**



కేసముద్రం, జనవరి 19, ప్రభాతవార్త

నిరుపేద కుటుంబంలో పుట్టి చదువుతో పాటు క్రీడల్లో కూడా తన ప్రతిభను ప్రదర్శించి అంతర్జాతీయ క్రీడాకారుడుగా ఎదిగిన కేసముద్రం మండలానికి చెందిన ఇస్లావత్ ఆలోజినాయక్ పలువురి ప్రశంసలు అందుకుంటున్నాడు. క్రీడ లంటే ప్రాణంగా భావించే ఆలోజినాయక్ పాఠశాల స్థాయి నుండే జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని గుర్తింపు తెచ్చుకున్నాడు. ఎన్నో పతకాలు సాధించాడు. నిరంతర కృషి, పట్టుదల, మొక్కవోని ధైర్యంతో క్రీడల్లో దూసుకుపోయిన ఆలోజినాయక్ నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని బంగారం పథకం సాధించాడు. స్వంత ఊరికి, తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి పేరు తెస్తూ ఆలోజినాయక్ తోటి యువతకు ఆదర్శంగా నిలిచాడు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతూ, ప్రభుత్వ ప్రోత్సాహం లేకున్నా ఈ గిరిజన క్రీడాకారుడు తన ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రముఖుల మన్ననలు పొందుతున్నాడు. అయితే తనలాగా క్రీడల పట్ల ఆసక్తి, అభిరుచి ఉన్న నిరుపేద విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ ప్రదర్శిస్తున్న వారిని ప్రోత్సహించేందుకు ఆలోజినాయక్ తన వంతు కృషి చేసే దిశగా ప్రయత్నాలకు తెరలేపారు. క్రీడల్లో రాణిస్తూ తమ ఆర్థిక బలహీనతల వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు ఎదగ లేకుండా ఉన్న వారిని గుర్తించి ప్రోత్సహించ ేందుకు సొంతగా స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేసి వర్థమాన క్రీడాకారులకు అండగా నిలవాలనుకుంటున్నట్లు ఆలోజినాయక్ తన మనసులో మాటను బహిర్గతం చేసారు. ఇందుకొరకు తమ వంతు సాయంగా దాతలు కూడా ముందుకు రావాలని, అవసరమైన భూమి, వస్తు సామాగ్రి సాయం చేయాలని, క్రీడాకారులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. ఆయన ఆశయం విజయవంతం కావాలని కోరుకుందాం.

# విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ



కేసముద్రంరూరల్, జనవరి19, ప్రభాతవార్త

మండలంలోని రంగాపురం ప్రాథ మికోన్నత పాఠశాలలో కేసముద్రం పాఠశాల ఉపాధ్యాయుడు వనపర్తి అశోక్ తన కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుడు అశోక్ తన కుమార్తె జన్మదిన వేడుకలను విద్యార్థుల మధ్య జరుపుకోవడం, వారికి వాటర్‌బాటిళ్లను బహుకరించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఓమ సంతోష్, రాజ్‌కుమార్,సరిత తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ సంఘాల క్యాలండర్ల ఆవిష్కరణ

గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త

గూడూరు మండలానికి చెందిన ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్లను ఆయా సంఘాల భాధ్యుతలు శుక్రవారం ఆవిష్కరించారు. టిఎస్‌యుటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఆ సంఘం నూతన క్యాలండర్లు, డైరీలను జిల్లా ఉపాధ్యక్షుడు ధనసరి రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్‌తో పాటు తేజావత్ రవీందర్, సూర్యనారాయణ, ప్రభాకర్, రాజు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పిఆర్టీయుటిఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 సంవత్సరపు క్యాలండర్లను గూడూరు బాలుర హైస్కూల్‌లో మండల నోడల్ హెచ్‌ఎం చీర భిక్షపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తరగతికొక ఉపాధ్యాయుడు ఉండే విధంగా నియామకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఊకె లక్ష్మయ్య, మండల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి చింత బాలయ్య, హెచ్‌ఎంలు సుజాత, రవికుమార్, మంగీలాల్, నమ్మాళ్వార్, వేణు, గోపినాథ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త

ఈనెల 20న (శనివారం) మండలంలోని గూడూరు, తీగలవేణి సబ్‌స్టేషన్ల నిర్వహణ పనులు నిర్వహిస్తున్నందున ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో నాలుగు గంటల చొప్పున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని గూడూరు సెక్షన్ విద్యుత్ ఎఇ ప్రణీత్ తెలిపారు. మండలంలోని తీగలవేణి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, అదే విధంగా గూడూరు సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఈ రెండు సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు, రైతులు గమనించి సహకరించాలని ఎఇ కోరారు.

## సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా లాభం



కేసముద్రం, జనవరి 19, ప్రభాతవార్త

సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా రైతులు తమ సాగులో అధిక దిగుబడి ప్రయోజనాలు పొందుతారని కేసముద్రం తెలంగాణ రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ సొల్లేటి జైపాల్‌రెడ్డి అన్నారు. ఈమేరకు శుక్రవారం కేసముద్రంలో నిర్వహించిన ఆ సంస్థ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులే సభ్యులుగా ఉన్న ఈ సంస్థలో సమష్టిగా కృషి చేసి సంస్థ బలోపేతానికి సహకరించాలన్నారు. అధిక లాభాలను ఆశ పడకుండా రైతులకు అందుబాటులో ఉండేలా ఎరువులు విక్రయించడం జరుగుతుందని, ఆధునిక పద్ధతులను రైతులకు అందేలా సంస్థ కృషి చేస్తుందన్నారు. ప్రతి నిర్ణయం కూడా సమిష్టిగానే తీసుకోవడం జరుగుతుందన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు సంకు శ్రీపాల్‌రెడ్డి, పొదిల నర్సింహారెడ్డి, గండి శ్రీశ్రీనివాస్, బండి వెంకన్న, జూకంటి కుమారస్వామి, ఇఫ్‌కో సంస్థ ప్రతినిధులు విశాల్, జీవన్, సిఇఓ సంతోష్, రైతులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి




**మొదటి పేజీ తరువాయి :**

విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం ప్రాణాంతకమని ఎస్పీ సూచించారు. మాదక ద్రవ్యాలు దేశభక్తిని, యువతను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. డ్రగ్స్ సమాజ మనుగడకు, యువత జీవితానికి వినాశనకరి అన్నారు. దీన్ని పారద్రోలేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి అందమైన జీవితాన్ని ఆనందంగా గడపాలని, డ్రగ్స్‌లాంటి మత్తు పదా



ర్థాలకు అలవాటుపడి జీవితాలను నాధనం చేసు కోవద్దని, మాదక ద్రవ్యాలాంటి వాటిని దగ్గరకు రానివ్వద్దని మెడికల్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నతంగా రాణించా లంటే డ్రగ్స్‌లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండా లన్నారు. జిల్లాలో డ్రగ్స్ రవాణా, వినియోగంపై పటిష్ట నిఘా పెట్టినట్లు ఎస్పీ వెల్ల డించారు. మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపడు తున్నామని, మెడికల్ కాలేజీలో ప్రిన్సిపల్ ఛైర్‌పర్సన్‌గా ఏడుగురు సభ్యులతో కూడిన 'యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేశామని, డ్రగ్స్ వినియోగం, రవాణా నిరోధానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఈకార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజు దేవ్‌డే, భూపాలపల్లి డిఎస్పీ అద్దూరి రాములు, వైస్ ప్రిన్సిపాల్ కే.రాజేషం, డాక్టర్ వందన, చిట్యాల సిఐ వేణు చందర్, గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి, మెడికల్ కాలేజీ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పెషల్ క్యాంపెయిన్లు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాపై జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్‌కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.సుహాసినిలతో కలిసి తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వికాస్‌రాజ్ ఐఏఎస్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాల న్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలను గుర్తించి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. జనవరి 22న ఓటర్ల నమోదు ప్రారంభం, ఫిబ్రవరి 6న ముగింపు, ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14వరకు డ్రాఫ్ట్ జాబితా పూర్తి, మార్చి 29న తుది ఓటరు జాబితా సిద్ధంగా ఉండాలని, ఏప్రిల్ 4వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించాలన్నారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లా డుతూ స్పెషల్‌క్యాంపెయిన్‌లు నిర్వ హించాలని ఆర్డీవోలను ఆదేశించారు. సూప ర్‌వైజర్లు, ఏఈఆర్వోలు బీఎల్ఓలను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. డూప్లికేట్ ఓటర్లను, ఒకే దగ్గర ఉండే కుటుంబ ఓట్లను తొలగించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లు రెండుకిలోమీటర్ల పరిధికంటే ఎక్కువ మించొద్దన్నారు. ఫారం 6,7,8పై వచ్చే ఫిర్యాదులను అన్ని వేగంగా పూర్తిచేయాలన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల ఫారంలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్య క్రమంలో జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోరామమూర్తి, కలెక్టర్ ఏవో రవీందర్, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఐవో రాంప్రసాద్, ఈడీఎం దుర్గారావు, డీఏవో వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

# ఓటరు జాబితా నవీకరణను పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రతి సమా చారాన్ని అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం ఏర్పాటు చేసి వాటి వివ రాలను వారికి అందజే యాలన్నారు. అర్బన్ ప్రాంతాలలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నమోదు చేసుకున్న ప్రతి ఓటరుకు ఓటరు గుర్తింపు కార్డును అందజేయాలని



సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, హనుమ కొండ, పరకాల ఆర్డీవోలు రమేష్, శ్రీని వాస్, స్వీప్ నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్, సత్య నారాయణ, ఎన్నికల విభాగం సూపరిండెంట్ ఏవిఎస్ ప్రసాదరావు, నాయబ్ తహసీల్దార్లు దేవుల్లపల్లి రామకృష్ణ విఠలేశ్వర్ పాల్గొన్నారు.

# రోడ్ల అభివృద్ధికి నిధులివ్వండి.!

**- మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే జీఎస్సార్ విజ్ఞప్తి**

*భూపాలపల్లి రూరల్, జనవరి 19 (ప్రభాతవార్త):*

భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సెక్రటరియేట్‌లో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు విషయాలపై మంత్రితో కొద్దిసేపు ఎమ్మెల్యే చర్చించారు. రోడ్ల విషయంలో నిధుల మంజూరుకై సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని మంత్రి సీతక్క ఎమ్మెల్యేకు హామి ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు సూరం వీరేందర్‌లు ఉన్నారు.



## పెండింగ్ ధరఖాస్తుల పరిశీలన పూర్తి చేస్తాం

**మొదటి పేజీ తరువాయి :**



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితాలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 4336ధరఖాస్తులను తక్షణం పరిశీలన చేపట్టి పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్స వం సందర్భంగా పాఠ శాలల్లో వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, పంచాయతీ అధికారి హరిప్రసాద్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొ న్నారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,జనవరి19,(ప్రభాతవార్త)*



మహబూ బాబాద్ పట్టణాన్ని పరి శుభ్రంగా ఉంచాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లా డుతూ చెత్త సేకరణ కార్యక్రమం నిరం తరం కొనసాగాలని పట్టణాన్ని పరి శుభ్రంగా ఉంచా లన్నారు. ప్రభుత్వ మంజూరు పనులను స్వయంగా పర్య వేక్షిస్తామని అధి కారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పనితీరును తెలియ జేయాల న్నారు. పూర్తి అయిన పనులపై నివేదిక అందించాలన్నారు. ఈ సమా వేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్, రెవెన్యూ అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్‌డివోలు అలివేలు, నర్సింహారావు, ఆయాశాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## వానాకాలం లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

2022-23 వానకాలం లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని బాయిలర్, రా రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పర్మార్ పింకేశ్‌కుమార్, సహా సినితో కలిసి వానకాలం లక్ష్యంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ 2022-23వానకాలం సీజన్లకు 1,11,932మెట్రిక్ టన్నుల దిగుమతి అయ్యిందని, మిగిలిన 3600, మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం వెంటనే పెట్టా లని ఆదేశించారు. జిల్లాలో రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతి రోజు లక్ష్యాలను పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమా వేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజారాణి, సివిల్ సప్లయ్ డీఎం ప్రసాద్, వెంకన్న, జయహరి, రామ్‌శ్రీధర్, శ్రీనివాస్, దేవ తదితరులు పాల్గొన్నారు.

